# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం02 మే 2025

DIGITAL EDITION


# తెలంగాణ మోడల్ దేశానికే రోల్ మోడల్

## కులగణనపై కేంద్ర నిర్ణయం రాహుల్ విజయం..

ప్రజా గొంతుక డెస్క్ కులగణన విషయంలో తెలంగాణ.. దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ నినాదం, తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన మోడల్, బిహార్లో ఉన్న రాజకీయ అవసరాల కోసమే కేంద్రం కులగణనకు ఓకే చెప్పిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.మొన్నటి వరకు కులగణన చేయబోమని కోర్టుల్లో అఫిడవిట్లు ఇచ్చిన కేంద్రం ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కాంగ్రెస్ పార్టీ ఒత్తిడే ఎక్కువ ఉందని చెప్పుకొచ్చారు. అడుగడగునా వెంటాడిన కాంగ్రెస్, ఈ నిర్ణయం మోదీ తీసుకునేలా చేసిందని చెప్పుకొచ్చారు. దీనికి తోడు తెలంగాణ చేపట్టిన సర్వే కూడా కేంద్రానికి మోడల్గా మారిందని వివరించారు.దేశవ్యాప్తంగా జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ ప్రజల గుండెచప్పుడు విన్నారని రేవంత్ అన్నారు. అందుకే కులగణన చేస్తామని హామీ ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. కులగణన సమాజానికి ఎక్స్ రే లాంటిదని రాహుల్ గాంధీ ఆనాడే చెప్పారని వెల్లడించారు. రాహుల్ సూచనలతోనే తెలంగాణలో కులగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి ధన్యావాదాలు తెలియజేశారు.





# పంతాలకు పోయి సమ్మె చేయొద్దు..

ప్రజా గొంతుక డెస్క్ కార్మికులు సమ్మె ఆలోచనను విరమించుకోవాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. కార్మికులు పంతాలు పట్టింపులకు పోయి సమ్మె చేయొద్దన్నారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కుదుటపడుతోందన్నారు.పదేళ్లు ఏమీ చేయని వారు చెబితే ఉచ్చులో పడొద్దన్నారు. తాము ఆర్టీసీని గాడిలో పెట్టి అప్పులు తీరుస్తున్నామని చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే రవాణాశాఖ మంత్రితో మాట్లాడుకోవాలని సూచించారు. సమ్మెపోటు రాష్ట్రానికి నష్టం చేస్తుందన్నారు రేవంత్.సంస్థ లాభాలను మీ చేతిలో పెడతా..ఎలా ఖర్చు పెట్టాలో ఏం చేద్దామో చెప్పండి..మీ సంస్థను మీరే కాపాడుకోవాలని సూచించారు రేవంత్.తమ డిమాండ్లను పరిష్కరించకపోతే మే 7 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు తెలంగాణ ఆర్టీసీ సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్లొద్దని..ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు రేవంత్.

# మే నెలలో మండిపోనున్న ఎండలు..

ప్రజా గొంతుక డెస్క్ భారత్‌లోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మే నెలలో సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని వాతావరణశాఖ అంచనా వేసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చూపింది.ఉత్తర భారతదేశంలో వర్షాపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్‌లోని గంగానది తీర ప్రాంతాల్లో హీట్‌వేవ్స్ సాధారణం కంటే ఎక్కువ రోజులు ఉంటాయని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర పేర్కొన్నారు. హీట్‌వేవ్స్ సాధారణ రోజుల కంటి ఒకటి నుంచి నాలుగు రోజులు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.



# ఎల్ఆర్ఎస్ గడువు 3 రోజులు పొడిగింపు

ప్రజా గొంతుక డెస్క్ ఏప్రిల్ 30వ తేదీతో గడువు ముగిసింది. ఈ క్రమంలో గడువు పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే, కేవలం మూడు రోజులు (మే 3వ తేదీ వరకు) మాత్రమే గడువు పొడగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది



# కోకాపేటలో ట్రంప్ టవర్స్ నిర్మాణం

ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారతదేశంలో విస్తరిస్తూనే ఉంది.హైదరాబాద్‌లోని కోకాపేటలో అత్యాధునిక ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి.నగరంలోనే అత్యంత ప్రీమియం రియల్ ఎస్టేట్ జోన్‌లలో ఒకటైన గోల్డెన్ మైల్‌లో 63 అంతస్తులకు పైగా ఎత్తుతో ఈ ట్రంప్ టవర్స్ నిర్మితం కానున్నాయి.



# కుల గణన ఒక చారిత్రాత్మక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్ జనాభాలెక్కలతో పాటు దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని ఇటీవలె కేంద్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందిస్తూ..ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రిజర్వేషన్ విధానాలను మార్చడం, ముస్లిం జనాభాను బీసీ వర్గంలోకి చేర్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా వెనుకబడిన తరగతుల(బీసీ) ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆరోపించారు. కేవలం ఎస్సీ, ఎస్టీ నేపథ్యాల కారణంగానే రామ్ నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్లు వేయడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, దీర్ఘకాలంగా ఉన్న మాదిగ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించే దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కుల గణనతో ఎస్సీలలో ఉప-వర్గీకరణకు మార్గం సుగమం అవుతుంది అన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్
## కోడ్ల రద్దుకై పోరాడుదాం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తానందు 139,వ మే డే జండా ఎగరవేయ డం జరిగింది.గద్వాల కృష్ణవేణి చౌరస్తా నందు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కోళ్ల అంజి అధ్యక్షతన ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ...సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఐ. ఎఫ్.టీ.యు. జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరిం చవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్అధిపతులుఅంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని వారు అన్నారు.139,వ మేడే సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపుని చ్చిందని వారు తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్చిన్నం చేస్తూ, లౌకిక విలువలను పాతరేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మికులం దరికీ పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపం చాయతీ, ము న్సిల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ను పర్మనెంట్ చేయాలని, డిమాండ్ చేశారు.చికాగో అమరవీ రుల అమరత్వం స్ఫూర్తితో మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్య మానికి సమర శంఖం పూరించా లని కార్మిక లోకానికి పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలోగంజిపేటకోళ్లఅంజి,నవీద్,హైమద్,హాలీం,రామకృష్ణ,రిత్విక్,సాత్విక్,గౌతమ్లుత దితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే రోజున తహసీల్దార్ గారికి కూలీలతో కలిసి పలు డిమాండ్లతో
## కూడిన వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి జి. నరసింహులు




ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)మల్దకల్ మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మండల కోఆర్డినేటర్ టీ.పద్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 100 మంది కూలీలతో మెయిన్ రోడ్ నుండి మండల తహాసిల్దారు ఆఫీస్ వరకు నినాదాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మగారు మాట్లాడుతూ మనదేశములో 93 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరు దేశ ఆర్థిక అభివృద్ధి ఆదాయ వనరులను సమకూర్చే కూలీలుగా ఉన్నారు.50 కోట్లకు పైగా ఉన్న వీరులో అత్యధికులు రోజుకు 200 రూపాయలు కంటే తక్కువ సంపాదన తో జీవిస్తున్నారు అయితే వీరి కోసం ప్రభుత్వము ఇప్పుడు వరకు చట్టబద్ధత గల ఎలాంటి సామాజిక భద్రతను కల్పించడం లేదు స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇప్పటివరకు ఈ దేశ ప్రగతి వ్యవసాయ రంగంపై ఆధారంగానే జరిగిందనేది నిర్వివాదాంశము.వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న భూమిలేని కూలీలు కౌలుదారులు అనుబంధ వృత్తిదారులు దళితులు ఆదివాసులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా ఇప్పటివరకు నిరుపేదలగానే




మిగిలిపోయారు. అందువలన మేడే కార్యక్రమం పురస్కరించుకొని కూలీలు కొన్ని డిమాండ్ చేయడం జరిగింది.భూమిలేని బడుగు బలహీన వర్గాలకు చెందిన కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు వ్యవసాయ భూమి ఇవ్వాలి.సీడ్ కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలను నైపుణ్యత కలిగిన కూలీలుగా గుర్తించాలి.కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలకు రసాయనిక మందుల బారిన పడి అనారోగ్యానికి గురి కాకుండా వారికి రక్షణ దుస్తులు ,బ్లౌజులు , చేతులు కడుక్కోవడానికి సబ్బులు , ప్రథమ చికిత్స పెట్టె, మంచినీటి సౌకర్యం కల్పించాలి.7వ పే కమిషన్ సర్వే ఆధారంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కూలీలకు ఒక రోజు కూలి స్త్రీ పురుషులకు సమానముగా 850 రూపాయలు ఇవ్వాలి.వ్యవసాయ ఇతర రంగాలలో పనిచేస్తున్న కూలీలను కార్మిక కోడ్ చట్టంలో నమోదు చేయాలి.వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న మహిళ కూలీలు ప్రసూతి ప్రయోజనం కింద నెలకు 10,000 చొప్పున ఐదు నెలలకు 50 వేల రూపాయలు ఇవ్వాలి.కూలి పని చేసి శక్తి నశించిపోయిన ముసలతనము పొందిన వారిని గుర్తించి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. ఇల్లు నిర్మించుకోలేని స్థాయిలో ఉన్నవారికి మరియు పూర్తిగా ఇంటి స్థలము లేని వారికీ ఇంటి నిర్మాణం చేసుకోలేని స్థాయిలో ఉన్నవారికి ప్రభుత్వం తక్షణమే ఉచితంగా ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలి.స్త్రీల పైన జరుగుతున్న దాడులు 10 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయసు మహిళలపై లైంగిక వేధింపులు అత్యాచారాలు, మానభంగాలు, చేస్తున్న వారిని ,చట్టం ప్రకారంగా శిక్షించాలి.100 రోజుల్లో పనిలో పని చేసిన కూలీలకు వారం రోజుల్లోపే కూలి డబ్బులు ఇవ్వాలి.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉచితంగా పార గడ్డపార గంప పని వద్ద సౌకర్యాలు నిమిత్తము అన్ని కల్పించాలి.కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా వ్యక్తిగత జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రతి ఒక్కరు కోరారు.

# ఐయన్టీయుసి ఆధ్వర్యంలో
## ఘనంగా..... మేడే ఉత్సవాలు




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: మే:01 హాలియ పట్టణంలో ఐయన్టీయుసి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్ రెడ్డి,మాజి సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మాజి ఉప సర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, మాజి ఎంపీటీసీ ముత్యాలు,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు మజహర్, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ నసీరుద్దీన్,యడవెల్లి సోమశేఖర్,పొదిల కృష్ణ, లయర్ శేఖర్, గడ్డం రమణయ్య, తోపుడు బండ్ల సంఘం అధ్యక్షుడు యూసఫ్, లైట్ మోటర్ వెహికల్ నాయకులు జహీర్,బొంగరాల యేసు రాజు,మైనార్టీ నాయకులు షేక్ రషీద్, సంఘం నాయకులు మేకల అంజనేయులు,ఆనంద్, ముత్యాల జానయ్య,శ్రీదేవి తదితరులుపాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం కోసం
## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం మునుగోడు అధికారిక క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి కి సంబంధించిన పోస్టర్ లను విడుదల చేసారు.ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి మరియు వివిధ శాఖల అధికారులు కూడా అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని,క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఉచితంగా పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులను తీసుకొని పూర్తి కాలం పాటు వాడాలని.క్షయ వ్యాధి లేని నియోజకవర్గం గా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పిఎచ్సి మునుగోడు మెడికల్ ఆఫీసర్ డిఆర్ నర్మద పి ఎచ్ ఏన్ మంగిభాయ్ ఎస్ టి ఎస్ అజయ్ ఎస్టిఎస్ సైదులు ఎంపిఎచ్ఏ దనమ్మ మరియు అధికారులు, ప్రజాప్రతినిధి లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల త్యాగాన్ని స్మరిస్తూ
## ప్రపంచవ్యాప్తంగా నేడు మేడే ఉత్సవాలు
### కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మే:01 ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులంతా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిచ్చి కార్మికుల హక్కులు సాదించుకోవడానికి పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల దినోత్సవం మే డే కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన యూనియన్ ల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగరేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో పనిగంటల పోరాటం తో మొదలైన ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి అనేక కార్మిక హక్కులను, చట్టాలను సాధించిందని, ఆ పోరాటంలో అమరులైన కార్మికుల త్యాగాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా నేడు మేడే ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులంతా ఎర్రజెండా నాయకత్వంలో మేడే ఉత్సవాల్లో పాల్గొంటున్నారని, పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాస్తూ కార్మికులను ఇబ్బందుల గురి చేసేటటువంటి అనేక పార్టీలు కూడా మేడే ఉత్సవాలను నిర్వహిస్తూ కార్మికులను మోసం చేస్తున్నాయని, రంగురంగుల జెండాలు ఎన్ని ఉన్నా వాటి ఎజెండా మాత్రం ఒకటేనని అటువంటి వాటి పట్ల కార్మికులంతా జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించిందని, అన్నారు. వీటి ద్వారా కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతున్నారని, ఎన్ని గంటల పని విధానం బదులుగా 12 పని రాబోతుందని దీనిని కార్మికులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వారు అన్నారు. కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి కార్మిక సంఘాలన్నీ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్,వింజమూరు శివ, ముత్యాల కేశవులు, కొండేటి సామంత్, బొడ్డు లింగయ్య, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, కోదండ చరణ్ రాజు, చిత్రం శ్రీను, యాదయ్య, వాసు, కృష్ణ,నరసింహ, వెంకటమ్మ, దానిమ్మ తదితరులు పాల్గొన్నారు

# రవి ఆచారి కుటుంబానికి ఆర్థిక సహాయం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (ప్రజా గొంతుక)నెలరోజుల క్రితం స్వర్ణకార వృత్తి చేసుకునే రవి ఆచారి అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈరోజు స్వర్ణకార సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 76,200 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కరాటే సత్యం స్వర్ణకార సంఘం అధ్యక్షులు సుదర్శన్ ఆచారి, ప్రధాన కార్యదర్శి శంకరయ్య ఆచారి, కోశాధికారి బీస్మాచారి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# నల్లకుంట శివాలయం నిర్మాణం కు విరాళం ...
### -అందజేసిన రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక):గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలోనీ శివాలయం దేవాలయం నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ నిర్వాహకులు పులిపాటి వెంకటేష్, గోపాల్ తదితరులకు 75,000/- వేల రూపాయల చెక్కు ను అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పులి పాటి వెంకటేష్ గోపాల్ తదితరులు బండ్ల రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు గారు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (ప్రజా గొంతుక)ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టి.దొడ్డి మండలం మల్లాపురం గ్రామానికి చెందిన బండంపు తిమ్మప్ప అనారోగ్యంతో మృతి చెందాడు.. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,అంతక్రియల ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు....



# విద్యుత్ షాక్ తోవ్యక్తి మృతి..



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోని రొంపిమళ్ళ గ్రామానికి చెందిన శీలం మల్లికార్జున్ రెడ్డి( 33) %ం/శీ% వెంకట్ రెడ్డి(లేట్) అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.. తన ఇంట్లో కూలర్ కు సంబంధించిన ప్లగ్ ను పెడుతున్న క్రమంలో విద్యుత్ శాఖకు గురై చనిపోయినట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు గతంలోతండ్రి మరణించడంతో తల్లితో కలిసి నివాసం ఉంటున్నట్లు సమాచారం. తల్లి ఫిర్యాదు మేరకు రూరల్ టౌన్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేశారు.

# పదవ తరగతి ఫలితాలలో
## ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా...

-జోగులాంబ గద్వాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ,

బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక ):పదవ తరగతి ఫలితాలను విడుదలైన సందర్భంగా జిల్లాలోని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులలో కూడా అద్భుతంగా రాణించాలని కోరుతూ ఇంకా కష్టపడి పైచదువుల్లో మరింతగా రాణించాలని ఫెయిల్ అయిన వారు కూడా అధైర్యపడకుండ కష్టపడి మళ్ళీ పట్టుదలతో శ్రమించి విజయం సాధించాలని జీవిత ప్రయాణంలో ఒకొక్కసారి క్రింద పడటంలో తప్పు లేదు, కానీ క్రింద పడిన వెంటనే ధైర్యంతో మళ్ళీ నిలబడకపోవడమే తప్పు అని గ్రహించి ముందుకు సాగాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాల ఆణిముత్యం అక్షయ..

అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలొ గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయ నిన్న వెలువడిన పదవతరగతి ఫలితల్లో 600 మార్కులకు గాను 566 సాధించిన జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమస్థానంలో నిలిచి అక్షయకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పూల బొకేతో సన్మానించి స్వీట్స్ తినిపించారు.ఎమ్మెల్యేమాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలు ఎటువంటి కార్పొరే ట్ పాఠశాలకు తక్కువ కాదని నిరూపించిన అక్షయకు అభినం దనలని గద్వాలతో పాటు తల్లి దండ్రులకు ఉధ్యాయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని ఇలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు హాజరుద్దీన్ కి ఉపాధ్యాయులను, పాఠశాల సిబ్బందిని అభినందించారు.

# విద్యార్థులను సత్కరించి అభినందించిన పినపాక ఎమ్మెల్యే పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నిన్న విడుదలైన టెన్త్ క్లాస్ రిజల్ట్ లో సత్య భాస్కర హై స్కూల్ (మాంటిస్టోరీ) విద్యాలయానికి చెందిన విద్యార్థి బండ్ల సత్య అనిషిని 585 మార్కులతో మండలం ఫస్ట్ ర్యాంక్, అంచు మల్ల సిరి 583 మార్కులతో సెకండ్ ర్యాంక్ విజ్ఞాన్ హై స్కూల్ కీ చెందిన విద్యార్థి మేడ భాను ప్రసాద్ 580 మార్కులతో మండలం థర్డ్ ర్యాంకు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్,మాంటి స్టోరీ స్కూల్ ఉపాధ్యాయులు,శ్రీ విజ్ఞాన్ హై స్కూల్ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం.పోదెం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం.భద్రాచలం కునవరం రోడ్డులో సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్,డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య .సాయిబాబా గుడి పాలకవర్గ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కొమ్మనపల్లి ఆదినారాయణ గారు, కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన భవనం మరమ్మత్తులు విషయంపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క కి సిఫార్సు చెయ్యాలి అని నిర్ణయించారు. తదనంతరం మార్కెట్లో ధాన్యం కొనుగోలు కాటాలు తదితర అంశాలపై అధికారులతో మరియు రైతులతో మాట్లాడినారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉంది కావున తార్పాలిన్ కవర్లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు రైతులకు సూచించారు. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ రమణా నాయక్ షేక్ షన్ను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య బిట్ర ఉద్దండయ్య మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ షేక్ జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ కార్మికుల దినోత్సవం

పాల్గొన్న ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి.శ్రీనివాస్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక ):




గురువారం జిల్లా కేంద్రంలోని కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మికుల యొక్క సమస్యలను అడిగి తెలుసు కున్నారు.కార్మికుల యొక్క చట్టాల గురించి వివరించారు. కార్మికులం దరూ లేబర్ కార్డు,ఇస్రం కార్డు ప్రతి ఒక్క కార్మికుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్డుల వల్ల ప్రభుత్వం యొక్క సదుపాయాలని వినియో గించుకోవచ్చు అన్నారు. దళారు లను నమ్మి మోసపోవద్దని మీసేవ కేంద్రంఉపయోగించుకోవాలన్నారు. వారి యొక్క సమస్యలనుదరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్,మోయిన్ పాషా అడ్వకేట్లు వి. రాజేందర్,బి.శ్రీనివాసులు,లక్ష్మణ స్వామిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా ఘనంగా జరుపుకునేపండుగ “మే”డే

మందా సైదుల ్సిపిఎం మధిర మండల కార్యదర్శి...
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం సిరిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ కార్యదర్శి దొంతి వీరాచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ. ప్రపంచమంతా భూమి నలుమూలల ప్రజలు దేశాలు మతాలు భాషలకు అతీతంగా ఘనంగా జరుపుకునే పండుగ మేడేనాడు కారల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులారా! ఏకంకండి.నేడు ప్రపంచంలో నలుమూలల ప్రతిధ్వనిస్తోంది. కార్మికులను మనుషులుగా గుర్తించి ఎనిమిది గంటలు పని వినినాదం తో పోరాడి అమరులైన కార్మికుల రక్తంతో తడిచిన ఎర్ర చొక్కా బి ఎర్రజెండాగా మారింది.ప్రపంచంలోని కార్మికులు భవన నిర్మాణం నుండి అంతరిక్షంలోకి వెళ్లే రాకెట్లు కంప్యూటర్లు తయారు చేసే కార్మికుల దగ్గర నుండి ప్రతి ఒక్కరూ సుత్తిని ఉపయోగిస్తారు వ్యవసాయ రంగంలో రైతు కూలీ సాధారణ ప్రజల వాడే పనిముట్లు కొడవలి.ఎర్ర జెండాపై సుత్తి కొడవలి కలిగిన జెండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం రైతులు కూలీల ఐక్యతకు చిహ్నంగా నిలిచింది.అందుకే నేడు ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాను ఎగరవేసి కార్మిక కర్షక ఐక్యత ప్రపంచవ్యాప్తంగా వర్ధిల్లాలని నినదీస్తూ మేడేని ఘనంగా జరుపుకుంటున్నాం.కార్మిక రైతు కూలీల ఐక్యతతో ఏర్పాటయ్యే ప్రభుత్వాలు కోసం కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయని.కార్మికుల ఐక్యత ను విచ్ఛిన్నం చేసి తమ ముందు కట్టు బానిసలుగా, తమ హక్కుల కోసం అడుక్కోవాలి తప్ప పోరాటం చేయవద్దని పెట్టుబడిదారీ వర్గ పార్టీలు నిత్యం ప్రయత్నిస్తున్నాయి.కార్మిక కర్షక వర్గ ఐక్యత ప్రపంచ అభివృద్ధికి మానవాళి అభివృద్ధికి ఏకైక మార్గమని అన్ని సమస్యలకు పరిష్కారం అని మే డే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.



# గద్వాల ఏరియా హాస్పిటల్ లో గాయాలతో చికిత్స పొందుతున్న నర్సింగ్ కాలేజీ విద్యార్థినిని పరామర్శించిన

-బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కోఆర్డినేటర్ కురువ పల్లయ్య...
జోగులాంబ గద్వాల జిల్లా, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక ):





గద్వాల జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రిలో 29/04/2025 అనగా మంగళవారం నాడు సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ రోడ్డు సమీపంలో విద్యార్థుల పై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరో వాహనం ఢీ కొనడంతో కొంత మంది గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరిండెంట్ ఇందిరా ని కోరిన బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్యఈ సందర్భంగా సుపరిండెంట్ గారితో కురువ పల్లయ్యమాట్లాడుతూ..ఐసీయూలోని రోగులకు ఏసీలు పనిచేయడం లేదుఫ్యానులుసరిగాలేవుబాత్రూంలో నీళ్లు లేక అపరిశు భ్రంగా ఉన్నాయి. తక్షణమే రోగులకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించాలని వారికి తెలిపారు. ఈ సందర్భంగా మౌలిక వస్తువులు కల్పించాలని డాక్టర్ ఇందిరా కి వినతి పత్రాన్ని ఇచ్చినారు. అదేవిధంగా యాక్సిడెంట్లో గాయపడిన నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.ఇవాళ నర్సింగ్ కాలేజ్ భవనం ప్రభుత్వం పూర్తి చేసి ఒకేచోట చదువు %ड% వసతి కల్పించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని అన్నారు. విద్యార్థులకు వసతులు కల్పించడంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందిఅనిఅన్నారు.చనిపోయిన ఇద్దరు విద్యార్థినిలకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు ప్రభుత్వం తక్షణమే కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే నర్సింగ్ కళాశాలను సందర్శించి కళాశాల ప్రిన్సిపాల్ గారితో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగిందిగద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఘటన స్థలానికి చేరుకొని ప్రణతి కుటుంబసభ్యులనుపరామర్శించడం జరిగింది , అలాగే సంగారెడ్డి చెందిన యువకుడు కాలు విరగడంతో వారి కుటుంబ సభ్యులకు మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది.తక్షణమే నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు బస్సు సౌక ర్యం కల్పించి మరియు జిల్లా కేంద్రంలో ప్రధానమైన కూడలిలో సిగ్నల్స్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ చక్రవర్తి రాజులు తదితరులు ఉన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న గోంగళ్ళ రంజిత్ కుమార్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక):



ధరూర్ మండలం పార్సర్ల గ్రామంలో రాయప్ప కుమారులైన సర్వేశ్,సతీష్ ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొంగళ్ళ రంజిత్ కుమార్.కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్లవ న్న,విష్ణు, రంగస్వామి,గొర్ల తిమ్మప్ప,భంగి పరుష,భూపతి, బీచుపల్లి అమరేష్ లు,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వివాహ వేడుకకు హాజరైన...

బిఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,బిఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక):

బిఅలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి వై మదిలేటి రెడ్డి కుమారుడు (రాంబాబు రెడ్డి వెడ్స్ అనూష రెడ్డి )ల ఏ.జి.ఆర్ ఫంక్షన్ హాల్ అలంపూరు చౌరస్తా నందు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.బి

## సినిమా వాల్ పోస్టర్ అతికించే బోర్డు తుప్పు పట్టి ప్రమాద స్థితిలో ఉన్నది...

-సుంకులమ్మ అవ్వ గుడి దగ్గర ఈ వాల్ పోస్టర్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే1 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ కి సమీపాన సుంకులమ్మ గుడి అవ్వ దగ్గర సినిమా వాల్ పోస్ట్ అతికించే ఇనుప బోర్డ్ తుప్పు పట్టి ఉన్నది. అయితే అక్కడ గుడి దగ్గర విరామ కోసం వచ్చిన ప్రజలు, అటు పోయే బాటసారులు, అక్కడ చెట్లు చల్లగా ఉన్నందున ఈ వేసవి సమయంలో చల్లటి వాతావరణ కోసం అక్కడ నిలిచి ఉంటున్నారు.సుంకులమ్మ అవ్వ గుడి నుంచి డ్యాం రోడ్డు కు పోయే వాహనాలకు ఈ వాల్ పోస్టర్ తుప్పు పట్టడం వల్ల ప్రమాదకరంగా ఉందని పట్టణ ప్రజలు అంటున్నారు. రెపు వచ్చే వానాకాల సీజన్ గాలులు వర్షాలకు ఈ వాల్ పోస్ట్ కింద పడే అవకాశం ఉంది, కావున మున్సిపాలిటీ అధికారులు ముందు జాగ్రత్త కోసం దీనిపై స్పందించి దీనిని తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పేదరికంలో విరిసిన విద్యా కుసుమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మున్సిపాలిటీ పరిధిలోగల ఇల్లెందులపాడు గ్రామా%శీ% ఎస్సీ కాలనీ వాసులు మారెపోగు ఆదాము సువార్త దంపతుల కుమార్తె మారేపోగు అమూల్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మధిర సెయింట్ ఫ్రాంచెస్ స్కూల్లో చదువుతూ చదువుకి పేదరికం అడ్డు కాదు అని నిరూపిస్తూ తల్లిదండ్రులు మధిర పట్టణంలో వివిధ షాపుల్లో పనిచేస్తూ వారికి వచ్చిన ఆదాయంలోనే తన కూతుర్ని కష్టపడి చదివించాలనే ఉద్దేశంతో లేమి తనంలో కూడా తన కూతుర్ని ఉన్నతంగా ఉంచాలనే ఉద్దేశంతో మధిర పట్టణంలో గల సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ నందు చదివించారు. వారి కష్టాన్ని వృధా పోనీయకుండా వారి కష్టానికి తగిన ప్రతిఫలం చూపిస్తూ 600 మార్కులు గాను 569 మార్కు సాధించి కాలనీలో అమూల్య శభాష్ అనిపించుకుంది. ఉన్నత ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తెచ్చిన అమూల్యను మెచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామినేని రామనాథం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రాధా కుమార్ వెల్లంకి వెంకయ్య మారేపోగు లాజర్ తాలూరి భాస్కర్ కంటిపూడి నాగ శేషు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలందరికీ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలి మేడే వేడుకల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి రమేష్ తలారి స్మారక స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఏడుకొండలుజాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని సిపిఐ అనుబంధం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సందర్భంగా సీనియర్ కామ్రేడ్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తలారి ఏడుకొండలు అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు స్మారక స్తూపం వద్ద అరుణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,జాతీయ ఉపాధి హామీ పథకంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముడిపెట్టడం సరికాదన్నారు.రైతు భరోసా మాదిరి కూలీ భరోసా పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ప్రతి కూలీ కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు.ఉపాధి హామీ పథకం పని కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు ఖాతాల్లో జమ చేయాలని పైలెట్ ప్రాజెక్టుల పేరుతో మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేయటం సరికాదని అన్ని గ్రామాల్లో ఆత్మీయ భరోసా అమలు చేయాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.700 కూలీ గిట్టేలా పథక నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం పెరిగిన జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల పెరుగుదలను ప్రాతిపదిక కూలీ నిర్ణయించాలని రమేష్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని,జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ దెందుకూరు గ్రామ శాఖ కార్యదర్శి కొండూరు నాగేశ్వరరావు తలారి నాగేంద్రమ్మ,దయామని కనపర్తి స్వామి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామంలో ఘనంగా “మే డే” మరియు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం “మే డే” కార్యక్రమాలను వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అలాగే అత్యంత నిరాడంబరుడు త్యాగధనుడు సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మేధావి పుచ్చలపల్లి సుందరయ్య గారి 112వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత బోనకల్ మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ వద్ద బోనకల్ మండల సిఐటియు కన్వీనర్ బోయినపల్లి వీరబాబు సిఐటియు జెండాని ఎగరవేశారు, తరువాత బోనకల్ మండల భవన నిర్మాణ రంగం కార్యదర్శి ఎస్కె బుజ్జి మేస్త్రి భవన నిర్మాణ రంగ యూనియన్ జండాను ఎగరవేశారు, జగ్గయ్యపేట ఆటో వర్కర్ స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రభాకర్ జెండా ఎగరవేశారు అనంతరం వివిధ రంగాల కార్మికులు ర్యాలీగా బోనకల్ గ్రామంలోని సిపిఎం పార్టీ దిమ్మె పై బోనకల్ గ్రామ భవన నిర్మాణ నాయకులు గంగుల శివ మేడే జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికులు ర్యాలీగా వెళ్లి గ్రామంలోని బొడ్డురాయి సెంటర్ లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మెపై పార్టీ కార్యదర్శి ఉప్పర శ్రీను జెండాను ఎగరవేశారు అక్కడ పుచ్చలపల్లి సుందరయ్య గారి 112 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సుందరయ్య గారి ఫోటోకు సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఎస్టి కాలనీలో బోనకల్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్యాజాలు మేడే జెండాను ఎగరవేశారు. బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు సుందరయ్య ఫోటోకు చింతలచెరువు కోటేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు పంతు పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. సిపిఎం ఆఫీస్ పై ఏర్పాటు చేసిన మేడే జెండాను పార్టీ బోనకల్ మండలం కార్యదర్శి కిలారు సురేష్ ఎగురవేశారు. బోనకల్ స్టేషన్ సెంటర్లో పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు పారేపల్లి కొండలు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దిమ్మెపై మేడే జెండాను గుగులోతు పంతు ఎగురవేశారు. ఈ మేడే కార్యక్రమంలో దొండపాటి నాగేశ్వరరావు గుగులోతు నరేష్ తెల్లాకుల శ్రీనివాసరావు బిళ్ళ విశ్వనాథం గద్దె రామారావు నారపోగు జాన్ సైమన్, చెన్న లక్ష్యాద్రి, గుగులోతు శ్రీను బొబ్బిళ్ళ పాటి రాజు భూక్య శ్రీను, గుంటి శ్రీను మచ్చ గురవయ్య, అంబటి సంపత్ పెయింటర్ రంగా కార్మికులు కన్నకంటి నాగరాజు ఎరుకల శ్రీను గ్రామపంచాయతీ కార్మికులు మంద నాగరాజు అంతోటి రమేష్ తాళ్లూరి వెంకటేశ్వర్లు గుగులోతు వెంకటేశ్వర్లు అంతోటి నాగేశ్వరరావు చింతల వెంకటేశ్వర్లు మరీదు పుల్లయ్య ఆటో కార్మికులు భూక్య జ్వాల భూక్య సైదులు వెలుగుల సతీష్ మరియు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన తాళ్లూరు దేవిడ్

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నల్గొండ ఎంపీ చామల కిరణకుమార్ రెడ్డి మాటలపై తీవ్రంగా ఖండిస్తున్న.జనసేన పార్టీ మధిర నియోజకవర్గం నాయకులు తాళ్లూరి డేవిడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూభారతదేశంలో ఉంటూ భారతమాతకు జై అనకొండ మాకు పాకిస్తాన్ అంటే ఇష్టం అని ఎవరైతే అన్నారో వారిని ఉద్దేశించి శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడారే తప్ప ప్రతి ఒక్కరిని అనలేదు. నోటికి ఏది వస్తే అది మాట్లాడే ముందు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీకు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే స్థాయి ఉందా అని ఒకసారి ప్రశ్నించుకోవాల్సిందిగా కోరుతున్నాను. కాశ్మీర్లో ఉగ్రవాది దాడి ఏ విధంగా జరిగిందో ప్రపంచం మొత్తం అర్థమవుతుంది ఒక్క మీకు తప్ప, ఆడవాళ్లు ఉన్నారు చిన్న పిల్లలు ఉన్నారు అని కూడా చూడకుండా ప్యాంట్ ఇప్పిచ్చి మరీ వారి మతం చూసి కాల్చి చంపారు ఇంత జరిగినా కూడా మీకు అది కనపడకుండా కళ్ళు మూసుకుపోయి మాట్లాడుతున్నారేమో.బరాబర్ చెప్తున్నాం ఒకవేళ మీకు పాకిస్తాన్ మీద ప్రేమ ఉంది వారికి అనుకూలంగా మాట్లాడాలి అనుకుంటే మాత్రం మీరు పాకిస్తాన్ వెళ్ళిపోవచ్చు మీరు మాట్లాడిన ప్రతి విషయం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఎవరు ఏం చేస్తున్నారు? ప్రజలకు తెలుసు, ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలో కూడా ప్రజలకు తెలుసు.పవన్ కళ్యాణ్ పైన మీరు చేసిన వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి అని హెచ్చరిస్తున్నాము. భారతదేశంలో ఉంటూ భారతీయుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీరు బాగానే స్పందించారు, ఇప్పుడు మీరు ఎవరికి మద్దతు పలుకుతున్నారు అనేది ప్రజలకు అర్థమైంది ఇక్కడ మీరు ఒక ముఖ్య విషయం గమనించాలి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మీరు ఆ ఉగ్రవాదుల దగ్గరకు వెళ్లి నాకు పాకిస్తాన్ అంటే ఇష్టం అని అన్నా మిమ్మల్ని కూడా అది గుర్తుపెట్టుకోండి. అక్కడ జరిగిన ఉగ్రవాది దాడి పాకిస్తాన్ భారతదేశం మధ్య కాదు ఒక మతం కి సంబంధించిన కొంతమంది దుర్మార్గులు చేసిన పని అది మీరు బాగా గమనించాలని కోరుకుంటున్నాం. ఎంపీ స్థాయిలో ఉండి మీరు అది గమనించకపోవడం సిగ్గుచేటు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా మీరు భారతదేశంలో ఉంటున్న నిజమైన దేశభక్తి కలిగిన భారతీయులు అయితే అబద్దాల ప్రచారంలో కాకుండా వాస్తవిక జీవితంలోకి వచ్చి ప్రజలకు నిజాన్ని తెలియజేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాం.



# వివాహ వేడుక లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం తొర్లపాడు గ్రామానికి చెందిన పాతూరు శ్రీనివాసరావు (లేటు) మాణిక్యం (లేటు) దంపతులు కుమారుడు నాని నూతన దంపతులను ఆశీర్వదించిన మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఈ కార్యక్రమంలో తొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాశిబోయిన శ్రీనివాసరావు చేబ్రోలు కృష్ణ కాశీ బోయిన లక్ష్మణ్ బాబు షేక్ ఖన్నం సాహెబ్ కాశి బోయిన సీతయ్య బాబు వేల్పుల ప్రవీణ్ షేక్ వుద్దండు సాహెబ్ కాశిబోయిన నరసింహారావు కాశి బోయిన రామకృష్ణ నాని వెంకటేష్ రవి పాతూరు వెంకట్ మధు వేల్పుల సత్యం సాంబయ్య సురేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కామ్రేడ్ లక్ష్మయ్య కు ఘన నివాళి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కమ్యూనిస్టు కుటుంబాలకు అరుదైన గౌరవం లక్ష్మయ్య స్మారక స్తూపం ఎదుట అరుణ పతాకావిష్కరణ నెక్కొండ మే 1 పీడిత శ్రామిక వర్గాల కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మరువలేనివి ఎందరో నాయకులు భౌతికంగా దూరమైన వారిని స్మరిస్తూ వారి కుటుంబాలకు ఇప్పటికీ సమాజంలో అరుదైన గౌరవం దక్కిందని సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు ఏఐటిఈసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఎంసీపీఐ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, తెలంగాణ గిరిజన రత్న వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మండల కేంద్రంలో స్థానిక జిపిఎస్ పాఠశాల ఎదురుగా కమ్యూనిస్టు దివంగత నేత కామ్రేడ్ బూరుగుపల్లి లక్ష్మయ్య స్మారకస్తూపం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేసి దివంగత కమ్యూనిస్టు నేత లక్ష్మయ్యకు ఘన నివాళులు అర్పించారు నెక్కొండ మండలంలో అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అనుబంధ ట్రేడ్ యూనియన్ల నాయకులు కామ్రేడ్ లక్ష్మయ్య సేవలను స్మరించుకున్నారు ఒకే వేదికను పంచుకోవడం అద్భుతమైన ఘట్టమని విభిన్న సిద్ధాంతాలు ఉన్నప్పటికీ పీడిత వర్గాల పక్షాన తుది శ్వాస విడిచే వరకు పోరాడిన లక్ష్మయ్య సేవలను స్మరించేందుకు ఒకే వేదిక పైకి రావడం తమకు ఆనందంగా ఉందన్నారు మూడు దశాబ్దాలు గడిచినప్పటికీ శ్రామిక వర్గాల గుండెల్లో బూరుగుపల్లి లక్ష్మయ్య చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచాగంటి వెంకటయ్య, సిఐటియు మండల అధ్యక్షులు భూక్య నరేశ్, ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, నాయకులు మదార్ కృష్ణ , భస్క శ్రీను, మోహన్ బిర్రు రమేష్, దేవేందర్, హైమ, సూరమ్మ, ఉపేంద్ర, సబిత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, గుమస్తా సంఘం నాయకులు, భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మార్త మధుసూదన్, సురేష్, కందిక వెంకన్న, లక్ష్మణ్ ,రాజు, సొసైటీ మాజీ చైర్మన్ , బిఆర్ఎస్ నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, ఎంసీపీఐ మండల నాయకులు జల్లి బుచ్చయ్య, గాజుల వెంకటయ్య ,సొల్లేటి రామబ్రహ్మం, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్ నాయక్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్ )

మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ హమాలి సంఘం ఆధ్వర్యంలో 139 వ,, మేడేను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగన్న జెండాను ఎగరవేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు. హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు భీమన్న, రాజు, రత్నం,రామాంజనేయులు, గోవిందు, తిమ్మప్ప, జమ్మన్న,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెద్ద గేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ.కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతిఒక్కరు ఉద్యమం చేయాలి.
భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి.. మే డే వేడుకల్లో పెద్ద ఎత్తున మండల కార్మికులు పాల్గొన్నారు.
. సంఘటిత పోరాటం ద్వారానే కార్మికుల ఆకాంక్షలు నెరవేరుతాయి. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య పెద్ద గేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ చేసి మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ మండలలోని వివిధ శాఖలకు చెందిన కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి వైభవంగా నిలిచారని అన్నారు.కార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు మార్గమని తెలిపారు.కార్మికులు సొంత హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని,కార్మికుల ఐక్యతే వారి శక్తి సామర్థ్యం అన్నారు.ప్రధాన కార్యదర్శి దొమ్మ బాలయ్య, ఉపాధ్యక్షులు నాగని రాంచంద్రయ్య మాట్లాడుతూ కార్మికుల స్థితిగతులు మార్చడానికి మన సంఘటిత పోరాటమే దారి చూపుతుందని అన్నారు.ఇప్పటికీ అనేక మంది కార్మికులు కనీస వేతనాలు లేకుండా శ్రమిస్తున్నారు.మే డే అనేది గుర్తుచేసే రోజు మాత్రమే కాకుండా కార్యాచరణకు ప్రేరణ కలిగించే రోజు కావాలని పేర్కొన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిష్కరించాలని సూచించారు.కోశాధికారి ఐలగారి నర్సిములు,భవన నిర్మాణ కార్యదర్శులు శావుకు శ్రీనివాస్,శివని చిన్న నర్సిములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసౌకర్యాల్లో జీవిస్తున్నారని అన్నారు.వారు ప్రభుత్వ పథకాలకు నేరుగా లబ్ధిదారులు కావాలని తెలిపారు.పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు యాదయ్య,హన్మంత్,దండు వెంకటయ్య,పాండు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక సంక్షేమం కొరకు నిధుల వినియోగం పారదర్శకంగా జరుగాలని డిమాండ్ చేశారు.ప్రతి రంగంలో కార్మికుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందని అన్నారు.అదేవిధంగా ప్రతి కార్మికుడు సంఘంలో చేరి ఈ పోరాటానికి బలాన్నివ్వాలని అన్నారు.సంఘం సలహాదారులు శావుకు వెంకట్ రాములు,గుడిసె అంజిలయ్య,నాగని వెంకటయ్య, కోస్గి మొగులయ్య మాట్లాడుతూ కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉండాలని అన్నారు.శ్రమదానానికి గౌరవం కల్పించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు.మే డే రోజును ఒక వేడుకలా కాకుండా శ్రమ జీవుల హక్కుల సాధనకు ఓ క్షణంగా భావించాలని పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో కార్మికుల హాజరు కావడం గర్వాంగా ఉందని అన్నారు.కార్మికులే దేశానికి మద్దతు దారులని మన ఐక్యతే మన విజయానికి మార్గమని సూచించారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో మే డే ఉత్సవాల వాతావరణం మార్మోగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మహిళ విభాగం సభ్యులు కొడుదుటి బాలమ్మ,రాములు,అంగన్వాడీ కార్మికుల సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు,భవన నిర్మాణ సంఘం ముఖ్య నాయకులు,కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం - ఎస్సై సంపత్ గౌడ్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మే:01



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లొ నెట్ బాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లలిత తో కలసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్సై సంపత్ గౌడ్ మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని తెలిపారు, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ ఫోన్లకు అలవాటు పడకుండా క్రీడల వైపు ఆసక్తి కనపరిచే విధంగా చూడాలని అన్నారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంపత్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, పాఠశాల పి ఈ టి కిరణ్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్ ప్రత్యేక అధికారి ఆకస్మిక తనికి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లు ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి సిఏ యాదగిరి, ఖమ్మం జిల్లా డిఐఈఓ రవిబాబుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డ్ డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఇంటర్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతులను ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి సిహెచ్ యాదగిరి మరియు డి ఐ ఈ ఓ రవిబాబులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. తరగతులు జరుగుతున్న తీరును గమనించారు. అనంతరం మే నెలలో జరిగే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను ఏ విధంగా సన్నద్ధం చేస్తున్నారు ప్రిన్సిపల్ను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కళాశాలను బలవ భోజనం చేయడమే డైరెక్టర్ గారి ఉద్దేశం తెలిపారు. ప్రత్యేక అధికారి యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్ల తల్లిదండ్రులు నమ్మకం కలిగించే విధంగా విద్యార్థులను విలువలు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచాలని వచ్చే విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లు పెంచాలని ఆదేశించారు. అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాన్ని సిహెచ్ యాదగిరి మరియు డి ఐ ఈ ఓ రవిబాబులు ప్రిన్సిపల్ మరియు సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ కార్యాలయం ఏఓ సంజయ్ ప్రిన్సిపల్ నలిని శ్రీ మరియు అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావట్ల సత్యనారాయణ అధ్యక్షతన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ టి ఎన్ టి యు సి జండా ఆవిష్కరణ చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ శ్రామికుల దోపిడీని అరికట్టడం కోసం కార్మికులకు పరిమిత పని గంటల కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన పోరాట ఫలితంగా 8 గంటల పని దినం గా మే ఒకటో తారీఖున ప్రకటించడంతో కార్మిక కర్షక వర్గాలు మే డే ని ఒక పండగ లాగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని రవికుమార్,మరీదు బరకయ్య, బందం రంగయ్య,దుగ్గి భద్రయ్య, సాధినేని సీతారామకృష్ణ గుడిపూడి వెంకటనారాయణ చింతల లక్ష్మణ్, ఎస్ కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల లింగాపురం వాస్తవ్యులు తంగళ్ళపల్లి లక్ష్మణ్–రేవతి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి సాహితీ పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని.అమ్మాయిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్.ఈ కార్యక్రమంలో ఇర్పా శీను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రామకృష్ణ.గూడపాటి రమేష్.ముత్యాల శివప్రసాద్. పరిటాల సాయి కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం

సాటి మనిషికి మానవత్వంతో రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్. రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన స్వప్న పాలమూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగింది.రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే బ్లడ్ ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకు లలో అరుదుగా దొరికే ఎబి పాజిటివ్ బ్లడ్ దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు.మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ అయినటువంటి మదన్ మోహన్ తో రక్తదానం చేసి స్వప్న ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది.కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం అనంతరం స్వప్నకు పండంటి మగబిడ్డ పుట్టడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి అలాగే మోహన్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు,మోహన్,శివకుమార్, మోహన్ కుమార్,లక్ష్మి పాల్గొన్నారు.

# కార్మిక కర్షకుల హక్కుల కోసం ఉద్యమించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాద బిజెపి ని తరిమికొట్టాలని కార్మిక కర్షకుల హక్కుల కోసం ఉద్యమించాలని మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ అన్నారు. గురువారం కార్మిక దినోత్సవం, మే డే ను పురస్కరించుకొని స్థానిక ములకపాడు యలమంచి సీతారామయ్య భవన్లో ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సంబరాలు జరుపుకుంటున్న కర్షక కార్మికులందరికీ ముందుగా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తులో అనేక ఉద్యమాలు చేపట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక కర్షకుల హక్కులను కాలరాస్తుందని, అట్లాంటి ప్రధానమంత్రి మనకి వద్దని, ఏదైతే 1886 కంటే ముందు ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి పని గంటలు తగ్గించాలని 18 గంటల నుండి 8 గంటల వరకు సాధించినటువంటి రోజు మే 1 తేదీన చికాగో నగరంలో ఆనాటి బ్రిటిష్ వాళ్ల చేతిలో అందరూ కార్మిక నాయకులు వాళ్ళ తూటాలకు బలై జైలుకు వెళ్లి నా కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు ఉంటుందని 1886 చరిత్ర ఒక కమ్యూనిస్టు పార్టీలకే ఉంటాదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఈనాడు అనేక రాజకీయ పార్టీలు రోజుకో పార్టీ పూటకో పార్టీ మారుస్తున్న నాయకులను ప్రజాప్రతినిధులను చూస్తున్నామని అన్నారు నాయకుడు అంటే మేడే అమరవీరుల స్ఫూర్తితో పనిచేసేటోడే నాయకుడని అది ఎర్రజెండా పార్టీలోనే ఉంటుందని గుర్తు చేశారు. రానున్న కాలంలో దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఆందోళన పోరాటాల్లో పాల్గొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ,జి పద్మ, మర్మం చంద్రయ్య ,కొర్స చిలకమ్మ ,పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వై శ్రీను బాబు, బొల్లి సూర్య చంద్రావు, సత్యనారాయణ,సరియం కోటేశ్వరావు, రాజమ్మ, మహమ్మద్ బేగ్, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, బైరెడ్డి సతీష్, కాకా కృష్ణ, పూనం శోభారాణి,సరియం ప్రసాద్ ,కల్లూరు లక్ష్మీ కల్లూరి దేవి సోడే రాంబాబు,రేసు లక్ష్మి, తాతారావు, అపక రంగయ్య, ధర్మయ్య, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను అనునిత్యం స్మరించుకుందాం

- నెన్నెల సమ్మయ్య, సీపీఐ చెన్నూరు మండల కార్యదర్శి

ప్రజాగొంతుక: మే 01 :చెన్నూరు



కార్మికుల హక్కుల సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను అనునిత్యం స్మరించుకోవాలని సీపీఐ పార్టీ చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య అన్నారు. గురువారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో 139వ మేడేను పురస్కరించుకొని ఆయన ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19వ శతాబ్దంలో కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా మే 1న మేడే జరుపుకుంటున్నామని, అప్పట్లో కార్మికులు రోజుకు 12 గంటల పైనే పనిచేయాల్సి పరిస్థితి ఉండేదని, తక్కువ జీతాలు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఉండేవి కావని, ఈ పరిస్థితులు 1986లో అమెరికాలోని చికాగోలో 8 గంటల వర్క్ డే కోసం కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేశారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై పెద్ద బాంబు దాడి జరిగిందని, ఈ సంఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోగా, చాలామంది గాయపడ్డారని, నాటి నుండి వారి త్యాగాలకి గౌరవంగా ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన వివరించారు. హక్కుల సాధన కోసం అమరులైన వీరుల బాటలో నడుస్తూ, వారి ఆశయసాధనకై కృషి చేస్తామని సమ్మయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ చెన్నూరు టౌన్ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు బడికల మదనయ్య, సూత్రం నారాయణ, ఏదార్ల శంకర్, కంకణాల కృష్ణయ్య, గుండాల లక్ష్మణ్, పాతర్ల తిరుపతి, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కలవల శ్రీనివాసు తొలగింపు

త్వరలో నూతన అధ్యక్షుడి నియామకం ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ (259/19) నుంచి జర్నలిస్ట్ పత్రిక విలేఖరి కలువల శ్రీనివాస్ ను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి రామిల్ల శ్రీనివాస్ తెలిపారు.గురువారం క్లబ్ సభ్యులు సమావేశమై తీర్మానం చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కలువల శ్రీనివాస్ క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉంటూ క్లబ్ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన వ్యక్తిగత స్వార్థంతో ప్రెస్ క్లబ్ ను వేరే క్లబ్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల చేసిన ప్రకటనను క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.ఈ విషయంపై బుధవారం మంచిర్యాల జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షులు దేగ సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.త్వరలో క్లబ్ నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని,పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి పరికిపండ్ల రాజు,ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్,ప్రచార కార్యదర్శిరామిడి సాయి సృజన్,సంయుక్త కార్యదర్శి పోలు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హిందూస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ లో ఘనంగా మేడే వేడుకలు

ప్రజా గొంతుక కూకట్ పల్లి




మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో 139 వ మేడే ను పురస్కరించుకొని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెచ్.ఎ.ల్ పరిశ్రమలో ఘనంగా 139వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్టేజి వద్ద జెండా ను ఎగురవేసిన యూనియన్ సలహాదారులు యస్.వి.శాస్త్రి. అనంతరం సౌత్ గేట్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా లో 1886 లో కార్మికులు 8 గంటల పని దినం కోసం పోరాటం చేశారని ఆ పోరాటం లో పలువురు కార్మికులు మరణించారన్నారు. ఈ సంఘటనను స్మరించుకోవడానికి మే 1 వ తేదిని అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని గుర్తు చేసారు.గతం లో కార్మిక సంఘాలని ప్రధాన మంత్రి పిలిచి మాట్లాడేవారని కానీ ఇప్పుడున్న ప్రధాని కార్మిక సంఘాలని పట్టించుకోవడం లేదని, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేట్ పరం చేస్తున్నారని, చివరకు ఆర్మీ ని కూడా వదలలేదు అని వారు తెలిపారు.జాతీయ కార్మిక సంఘాలన్ని ఈ నెల 20 వ తారీఖున తలపెట్టిన ఒక రోజు సమ్మె కు కార్మికుల అందరు మద్దత్తు ఇవ్వాలని సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి తమ నీరసనను వ్యక్తం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.డబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిసెంట్స్ గణేష్, కర్క నాగరాజు, చందర్ రావు నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్,ఉపాధ్యక్షులు కూతడి కృష్ణా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాంచందర్, జోగారావు, బాబీ, భాగ్య, నీలవేణి, మంజుల, జాహ్నవి, భారతి, నాగార్జున, నవీన్, వెంకటేష్, పోలేపల్లి శ్రీకాంత్,కుమార్,సుధీర్, రమణ, షాబుద్దీన్, ముజీబ్, ప్రవీణ్, కృష్ణబాబు,శ్రీధర్,అనిల్ రెడ్డి,నవాజ్ భైగ్, ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,జనార్దన్,పురుషోత్తం,సురేష్, రామారావు,ఆంజనేయులు, ఆదిరెడ్డి, అజయ్, మురళి, యశ్వంత్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అధ్యక్షులు సల్ల నరసింహ యాదవ్

మేడిపల్లి మండలం 1 ఏప్రిల్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి




మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్, దేవేంద్ర నగర్ ఫేస్2 అంబేద్కర్ నగర్ కార్మికులతో దేవేందర్ నగర్ ఫేస్ 2లో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు, దేవేందర్ పేస్టు కాలనీ అధ్యక్షులు సల్ల నరసింహ ఆధ్వర్యంలో జండా వందన ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు ఇస్రాం కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని లేనిచో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ కూడా మీరు అనర్హులు అనిఆయన అన్నారు .ఇంకా అసంఘటిత రంగంలో పనిచేస్తూ కార్మికులంతా ఏకమై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధించడానికి మనమంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చల్ల నరసింహ మాట్లాడుతూగతంలో వెట్టిచారు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చాలామంది కార్మికులు త్యాగాల ఫలితంగా ఈరోజు మనం అన్ని రంగాల్లో ఉదాహరణకు మున్సిపాలిటీ , సినిమా ,పరిశ్రమలు, హాస్పిటల్స్ ,షాపింగ్ మాల్స్, ఇలా అనేక రంగాల్లో కార్మికులకు నియమిత పని విధానాన్ని తీసుకొచ్చి వారికి ఉద్యోగ భద్రత కల్పించినందుకు కార్మికులంతా ఏకమై మేడే కార్యక్రమం ఒక పండుగలా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మల్లేష్ ,క్యాషియర్ సతీష్, కోశాధికారి వడవెల్లి వేణు సలహాదారు కురురుకుల రాజు, ముఖ్య సలహాదారులు కే రాఘవులు, కోరుమల్లు కార్యవర్గ సభ్యులు భాస్కర్ ,టి రవి ,బి అశోక్, డి శ్రీనివాస్, ఎం రాజు ,పి ఇస్తారి ,జి కరుణాకర్, ఎం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# రామకృష్ణపూర్ ఐఎన్ టి యు సి కార్యాలయంలోమేడే జండా ఎగరవేత

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యూ సి కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మే డే పురస్కరించుకొని జండా ఎగరవేసినారు కార్మికుల హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన కార్మికులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యూ సి సెంట్రల్ కమిటీ మెంబర్ తేజవత్ రాంబాబు మాట్లాడుతూ మానవ నాగరికత అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత ప్రాధాన్యమైనది.వారి శ్రమ పట్టుదల అంకితభావమే సమాజ అభివృద్ధికి మూల స్తంభం. ఈ క్రమంలో కార్మికుల హక్కుల సాధనకు చారిత్రాత్మకంగా రూపుదిద్దుకున్న ప్రత్యేక దినం మేడే అని, 1986 మే ఒకటో తేదీ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు అతిపెద్ద ఉద్యమానికి స్వీకారం చుట్టారని,రోజుకి 8 గంటల పని దినం కోసం వారు పోరాటం చేశారు. ఈ ఉద్యమంలో పలువురు కార్మికుల సైతం ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలు గుర్తుగా 1989 ప్యారిస్ లోని రెండవ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో మే 1 ను ప్రపంచ కార్మికుల దినోత్సవం గా ప్రకటించారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటి మెంబెర్స్ తేజవత్ రాంబాబు, సంఘ బుచ్చయ్య, చంద్రగిరి ఎల్లయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, ఆకుల రాజన్న,మెట్ట సుధాకర్, మేకల రాజయ్య,ఏరియా సెక్రటరీ బత్తుల వేణు, సి ఎస్ పి ఫిట్ సెక్రటరీ శనిగరపు రామన్న, సివిల్ ఫిట్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్,గోపి, మల్యాల బాలకృష్ణ,గంగయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్,గోపు రాజం,రామకృష్ణ, భాస్కర్,రామ్ సాయి, మహిళ నాయకురాళ్లు పుష్ప, సునీత,శారద మరియు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ మండలంలో తెలంగాణ వ్యవసాయ ప్రతిదారుల యూనియన్ ఆధ్వర్యంలో...

టి.పద్మ మండల కోఆర్డినేటర్ టి వి వి యు ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా గొంతుక):







. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీ. నరసింహులు జోగులాంబ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ వి యు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండలంలో ఉన్న గ్రామ సంఘం లీడర్లు, సంఘం అధ్యక్షురాలు కంబర సునీత ఉపాధి హామీ కూలీలు , సీడ్స్ కూరగాయల విత్తన ఉత్పత్తి తోటలోపనిచేసే కూలీలు మొదలగువారు హాజరు కావడం జరిగింది.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున కూలి మరియు అన్ని రంగాలలో పనిచేస్తున్న కూలీలను కలుపుకొని మొత్తం 120 మంది కూలీలతో గద్వాల నుండిఅయిజ వెళ్ళుతున్న మెయిన్ రోడ్ నుండి మండల తాసిల్దారు ఆఫీస్ వరకు ఈ కార్మికుల యొక్క సమస్యల తో కూడిన నినాదాలతో నినాదాలు చేసుకుంటూ మండల తహసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రికీ చేరే విధంగా కూలీల సమస్యలతో కూడిన మెమొరాండమును తాసిల్దార్కి సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మ మాట్లాడుతూ మనదేశములో 93 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరు దేశ ఆర్థిక అభివృద్ధి ఆదాయ వనరులను సమకూర్చే కూలీలుగా ఉన్నారు 50 కోట్లకు పైగా ఉన్న వీరులో అత్యధికులు రోజుకు 200 రూపాయలు కంటే తక్కువ సంపాదన తో జీవిస్తున్నారు. అయితే వీరి కోసం ప్రభుత్వము ఆనాటి నుండి నేటి వరకు చట్టబద్ధత గల ఎలాంటి సామాజిక భద్రతను కల్పించడం లేదు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇప్పటివరకు ఈ దేశ ప్రగతి వ్యవసాయ రంగంపై ఆధారంగానే జరిగిందనేది నిర్విదాంశమువ్యవసా య రంగంలో కూలి పని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటూ జీవిస్తున్న భూమిలేని కూలీలు మిగిలిపోయారు. దళితులు ఆదివాసులు సంక్షేమ పథకాల వైపు చూసి నిరాశకు గురై ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఇప్పటివరకుకడనిరుపేదలగానేమిగిలిపోయారు. అందువలన మేడే కార్యక్రమం పురస్కరించుకొని కూలీలు కొన్ని డిమాండ్ చేయడం జరిగింది. భూమిలేని బడుగు బలహీన వర్గాలకు , ఆదివాసులు, చెంచులు , కూలి పని అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూనరు..భూమిలేని కూలి కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు వ్యవసాయ భూమి ఇవ్వాలి. సీడ్ కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలను నైపుణ్యత కలిగిన కూలీలుగా గుర్తించాలి. కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలకు రసాయనిక మందుల బారిన పడి. అనారోగ్యాన్ని గురి కాకుండా వారికి రక్షణ దుస్తులు ,బ్లౌజులు , చేతులు కడుక్కోవడానికి సబ్బులు , ప్రథమ చికిత్స పెట్టే, పడటానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి. 7%ష్ట% పే కమిషన్ సర్వే ఆధారంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కూలీలకు ఒక రోజు కూలి స్త్రీ పురుషులకు సమాన వేతనాలు 850 రూపాయలు ఇవ్వాలి. కూలీలను కార్మిక కోడ్ చట్టంలో నమోదు చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న మహిళ కూలీలు ప్రసూతి ప్రయోజనం కింద నెలకు 10,000 చొప్పున 5 నెలలకు 50 వేల రూపాయలు ఇవ్వాలి. కూలి పని చేసి శక్తి నశించిపోయిన వయసు పైబడిన వారిని గుర్తించి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. ఇల్లు ఉండి ఇల్లు నిర్మించుకోలేని స్థాయిలో ఉన్నవారు కు మరియు పూర్తిగా ఇంటి స్థలము లేదు ఇల్లు నిర్మాణం లేదు చేసుకోలేని స్థాయిలో ఉన్నవారికి ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలి ఉచితముగా.స్త్రీల పైన జరుగుతున్న దాడులు 10 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయసు మహిళలపై లైంగిక వేధింపులు అత్యాచారాలు, మానభంగాలు, చేస్తున్న వారిని ,చట్టం ప్రకారంగా శిక్షించాలిఉపాధి పథకంలో పని చేసిన కూలీలకు వారం రోజుల్లోపే కూలి డబ్బులు ఇవ్వాలి.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉచితంగా పారా గడపార గంప పని వద్ద సౌకర్యాలు నిమిత్తము అన్ని కల్పించాలి. కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా వ్యక్తిగత జాబ్ కార్డు ఒక్కరకు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలి.పాదం పథకంలో పని వద్ద సౌకర్యాలు నీరు నీడ ఆయా ప్రథమ చికిత్స మరియు పారా గడపార గంప ఈ వస్తువులు ఉచితంగా ఇంతకుముందు ఇచ్చేటివి ఇప్పుడు ఇవ్వడం లేదు అన్నారు.

# కార్మిక వర్గం చట్టాలను,హక్కులను కాపాడుకోవాలి.

సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా సీఐటీయూ జెండా లు ఆవిష్కరణలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 01:



మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ చట్టాలను, హక్కులను కాపాడుకోవాలని, అందుకు అందరూ కార్మికులు ఐక్యంగా పోరాటం నడపాలని సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు. అనంతరం గురువారం రోజున శివంపేట మండల కేంద్రం లో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు పండుగగా జరుపుకోవాలన్నారు. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే – మార్కెట్లో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రపంచ కార్మికులందరికీ కోసం కార్మిక హక్కుల రక్షణకై తమ ప్రాణాలను ప్రాణప్రాయంగా అర్పించారన్నారు. ఇది మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు. దీంతో పాలకవర్గం దిగివచ్చి 1890 మేము ఒకటవ తేదీన కార్మిక సంస్థ (ఏ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరపాలని పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఈ ఊష కోతలు తడిసినటువంటి జెండానే ఎర్రజెండాగా ఆవిర్భావించిందన్నారు. తర్వాత క్రమంలో పరిశ్రమలు పనిచేసే కార్మికుని గుర్తు సుత్తి పొలంలో పనిచేసే రైతు గుర్తు కొడవలిగా ఈ జెండాలో ఆవిర్భావించాయన్నారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంతల పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పోరాట పరిస్థితులు పునరుత్తమవుతాయన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్డీఏ గా అధికారంలోకి వచ్చి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, యూనియన్ పెట్టుకునే హక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో సాధించుకున్న కార్మిక వర్గం సమిష్టి హక్కులను అన్నింటిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్టచూస్తుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజల మధ్య, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తూ కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా, వారిలో పోరాట చైతన్యాన్ని మొద్దు పరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని వాపోయారు. బిజెపి దాని అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, హిందూ విశ్వ పరిషత్ లాంటి అభివృద్ధి నిరోధక సంస్థలు, అభ్యుదయ ప్రగతిశీల శక్తులపై, మైనార్టీ, దళిత, సామాజిక తరగతులపై దాడులు చేసి అఘాయిత్యాలకు పాల్పడుతుందన్నారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక వ్యతిరేక కార్పొరేట్, మతోన్మాద బిజెపి పార్టీని సంఘటితంగా కార్మిక వర్గం ఓడించాలన్నారు. పెట్టుబడిదారి వర్గాలను, పాలకవర్గాలను కూల్చడానికి, కార్మికులు వారి హక్కులను, చట్టాలను కాపాడుకోవడానికి, కార్మిక వర్గ ఐక్యతను చాటడానికి అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు ఈ మేడే రోజున జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. కార్మిక వర్గ 4 లేబర్ కోడ్ ల రద్దుకై, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకై కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు.మేడే సందర్భంగా వివిధ గ్రామాల లో ఆటో అడ్డల వద్ద సీఐటీయూ జెండాను ఎగురవేశారు అన్నారు కార్యక్రమంలోఅగన్వాడీ రంగం ప్రాజెక్ట్ కార్యదర్శి విజయలక్ష్మి, ఆశా రంగం నాయకులు రేణుక,గోపమ్మ,గ్రామ పంచాయతీ కార్మికుల సంగం నాయకులు వెంకటేష్,శంకర్,బలకృష్ణ,వసంత, మిషిన్ భగీరథ నాయకులు నర్స%శీ%లు స్వామి, హమ్మలి నాయకులు ముత్యాలు విద్యుత్ రంగం జిల్లా అధ్యక్షులు చండి ఏఈ కార్యలయం వద్ద జెండాను ఆవిష్కరించారు,సలీమ్, ప్రవీణ్, రజినీకాంత్ సుగుణ పరిశ్రమల కార్మికులు ప్రధాన కార్యదర్శి యాదగిరి కుమార్, మలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

ఘనంగా 139 మేడే కార్మిక దినోత్సవం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు (ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట:




కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మాభిక్షం భవనం నందు 139 మేడే కార్మిక దినోత్సవాన్ని దంతాల రాంబాబు అధ్యక్షతన ఏఐటీయూసీ, సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఎర్రజెండాను బెజవాడ వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జెండాను చామల అశోక్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 19వ శతాబ్దంలో కార్మికుల 12 నుంచి 18 గంటల పని విధానం వల్ల పెట్టుబడిదారి వర్గాలు శ్రామిక వర్గాన్ని అధిక దోపిడీ చేశాయని,ఆ దోపిడిని ఎదుర్కోవడానికి 1886 మే 1 నుంచి నాలుగు రోజులపాటు అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కై జరిగిన పోరాటాలు, ప్రాణ త్యాగాలను అర్పించి కార్మికులు తమ హక్కులను సాధించుకోగలిగారు దాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచవ్యాప్తంగా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపు కుంటున్నామని, కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని తీసేసి మళ్లీ 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చే విధంగా నల్ల కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని, భారతదేశంలో కార్మికుల శ్రామిక వర్గ హక్కుల కోసం ఏర్పడిన మొట్టమొదటి ట్రేడ్ యూనియన్ ఏఐటియుసి అని, కార్మికులు ఏఐటీయూసీ జెండా అందుకొని తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచి వేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్లు ఆదాని, అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు , ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుటిల నీచ ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు.కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మించి కాలయాపన చేయడం తగదన్నారు.అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ తో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం 22వ వార్డు కమిటీ, రాజీవ్ నగర్ ఆటో యూనియన్, ఇంద్రమ్మ హాస్పిటల్ దగ్గర సివిల్ సప్లై యూనియన్, బొడ్రాయి బజార్లో రిక్షా యూనియన్, మెయిన్ రోడ్ లో టైలరింగ్ యూనియన్, మార్కెట్ రెండవ గేటు దగ్గర రిక్షా యూనియన్ కొత్త మార్కెట్ గెట్ దగ్గర టిప్పర్ డ్రైవర్స్ యూనియన్, కొత్త బస్టాండ్ ఆర్టీసీ డ్రైవర్ యూనియన్, జనగాం క్రాస్ రోడ్ ఆటో యూనియన్, పూల సెంటర్ ఫ్లవర్స్ డెకరేషన్ యూనియన్, హెచ్పీసీఎల్ డ్రైవర్స్ యూనియన్ దగ్గర జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, టైలరింగ్ యూనియన్ నాయకులు దీకొండ శ్రీనివాస్, పున్నం రమేష్, టిప్పర్ డ్రైవర్ యూనియన్ నాయకులు నరేష్, నాగరాజు, సివిల్ సప్లై నాయకులు ఏసు, వెంకటేశ్వర్లు మహిళా సంఘం నాయకులు దేశ గాని హేమలత, యూత్ నాయకులు హరి, మైనారిటీ నాయకులు ఎండి పాషా, రిక్షా యూనియన్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం మునుగోడు అధికారిక క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి కి సంబంధించిన పోస్టర్ లను విడుదల చేసారు.ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి మరియు వివిధ శాఖల అధికారులు కూడా అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని,క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఉచితంగా పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులను తీసుకొని పూర్తి కాలం పాటు వాడాలని.క్షయ వ్యాధి లేని నియోజకవర్గం గా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పిఎచ్సి మునుగోడు మెడికల్ ఆఫీసర్ డిఆర్ నర్మద పి ఎచ్ ఏన్ మంగిభాయ్ ఎస్ టి ఎస్ అజయ్ ఎస్టిఎస్ సైదులు ఎంపిఎచ్ఏ దనమ్మ మరియు అధికారులు, ప్రజాప్రతినిధి లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో కృష్ణవేణి విజయ కేతనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




స్థానిక చౌటుప్పల్ మున్సిపాలిటి లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. దొంతరి శాలిని 600 మార్కులకు గాను 559 మార్కులు ,యం.డి రబియ 556 మార్కులు,వర్కాల రోహిత్ 550 మార్కులు మరియు 25 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు ,51 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించినందుకు పాఠశాల చైర్మన్ గుత్తా గోపాల్ రెడ్డి కవితగారు విద్యార్థుల ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాల రమేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలో టాపర్ గా శివంపేట విద్యార్థి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 01:



మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన ఇసారపు శోభన్ గౌడ్ పావని దంపతుల ద్వితీయ కుమారుడు శివ చరణ్ గౌడ్ తూప్రాన్ పట్టణంలోని గల గీతా విద్యాసంస్థల్లో బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్షలలో గీతా స్కూల్ ఏడవ ర్యాంకు వచ్చిన సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందించిన గీతా స్కూల్ యజమాన్యం మరియు వారి తల్లిదండ్రులు, భవిష్యత్ రోజుల్లో మరిన్ని ఉన్న చదువుల్లో మెరుగైన ఉత్తమమైన ఫలితాలను సాధించాలని వారి తల్లిదండ్రులు కోరడం జరిగింది. అలాగే శివంపేట గ్రామానికి మండలానికి, మెదక్ జిల్లాకు పేరు ప్రత్యర్థులు తేవాలని వారు. శోభన్ గౌడ్ పావని దంపతులు వారి కుమారుడైన శివ చరణ్ గౌడ్ కు నిషా నిర్దేశం చేసిన కుటుంబ సభ్యులు.



# ఎం సిపిఐయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట:

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఎం సి పి ఐ యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ 60 ఫీట్ల రోడ్డులో ఏర్పాటుచేసిన భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం దగ్గర మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.1886 మే 1న అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో కార్మికులు తమ హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కావాలని సమ్మె చేస్తున్న కార్మికులపై సాయుధ బలగాలు ఒకేసారి గా కార్మికులపై విరుచుకుపడ్డారని, తుపాకీ గుండ్లకు బలై రక్తం చిందిస్తూ మరణించిన కార్మికుల రక్తంతో తడిసిన తమ బట్టలను శ్రామిక శక్తులకు అండగా నిలిచే ఎర్రని జెండాగా ఎగురవేయడం జరిగిందని, వేలాది మంది రక్తం చిందిన రోజునే మేడే గా కార్మికులు ప్రపంచవ్యాప్తంగాజరుపుకుంటున్నారని, అమరవీరుల ఆశయాలను కొనసాగించడానికి నేడు ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు ఉద్యోగ వర్గాల పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను చట్టాలను కాలరాశి అందుకు అవసరమైన విధానాలని పాటిస్తూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పని గంటల సమయాలను అమలు చేయాలని పేద మధ్యతరగతి కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో ఉద్యమించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్ష వహించగా సూర్యాపేట డివిజన్ కార్యదర్శి నక్క శ్రీనివాస్ ఏఐసిటియు నాయకులు సోమ గాని వెంకన్న చందుపట్ల పవన్, కళ్యాణ్, కనక సతీష్ ,చింత శ్యామ్ ,లింగంపల్లి పంచాయతీ రాజ్, గుండె ప్రణయ్ చీమ శివ, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందన్నారు.ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు. ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ ఎగురవేశారు.వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జెండాను పాపగల శంకరయ్య ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ మాట్లాడుతూ హమాలి,ఆటో, ట్రాన్స్పోర్ట్ ,కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని, లేబర్ కోడ్లను,రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ ,బోనస్, పెన్షన్, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు, ఎస్ ఏ రెహమాన్, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, రండి నరసింహ, కొండూరు వెంకటేష్, బోయ మంకులు, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు, ముప్పిడి నరసింహ, బెడద రమేష్ ,పాప గళ్ళ మల్లేష్ ,గంగాదేవి రమేష్, బందెల స్వామి, పబ్బురాజు, శ్యామల రవి కుమార్, నల్ల పరమేష్, గుండెబోయిన భాస్కర్ బండి రమేష్, ఎస్ కే సలీం, నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు అదేవిదంగా ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి వలిగొండ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# వాటర్ సప్లై వర్కర్స్ సేవలు మరువలేనివి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట:





మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నిత్యం నీటి సరఫరా చేస్తున్న వాటర్ సప్లై వర్కర్స్ సిబ్బంది సేవలు మరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వేసవికాలంలో కూడ సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో నీటి కొరత రాకుండా సమన్వయం చేసుకుని, నీటి ట్యాంక్ లను నింపుతూ, ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది కి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలోని వాటర్ వర్క్స్ కార్యాలయం నందు జరిగిన మేడే వేడుకలలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎఐటియుసి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెరుకు వేణు, కార్యదర్శి గుండు నాగరాజు, కోశాధికారి పఠాని శ్రీనివాస్, సూపర్ వైజర్ సయ్యద్ సమి, దుబాయ్ శ్రీను, సురేందర్ రాజు, సంద్రబోయిన వెంకన్న, సందనబోయిన రాములు, నిరంజన్ రెడ్డి, వేణు, అర్వపల్లి, నాగమణి, సోమమ్మ, ఝాన్సి, శాంత, పి, నాగమణి, వి, సోవమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లు ఇక్కడ ఫ్యాక్టరీలు అక్కడ, ఇది ఎంతవరకు సమంజసం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ రాజా
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

రామకృష్ణాపూర్ పట్టణములో గురువారం టిఆర్ఎస్ కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ ఓట్ల కోసం ఎన్నికల సమయంలో ఫ్యాక్టరీ పెడతానని, 45 వేల ఉద్యోగాలు ఇస్తానని నిరుపేద నిరుద్యోగులను ఆశ చూపించి ఈ రోజు రాయబరిలే లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మేప్పు పొంది మినిస్టర్ పదవి కోసం ఫ్యాక్టరీలు అక్కడ స్థాపించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ అవకతవకల గురించి సమీక్ష చేసి నికర్సైన నిరుపేద కుటుంబాలకు అందేటట్టు చూడాలని ఆ బాధ్యత కలెక్టర్ , ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పైన ఉందని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ సీనియర్ నాయకులు రాముడి కుమార్ తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి



న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట: లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గురువారం న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. డ్రైవర్ లందరు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గందూరి రమేష్, చింతమల్ల రమేష్, గడ్డం వెంకన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్, న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రవీణ్, గౌరవ సలహాదారులు దేవత్ చిన్ని, కోశాధికారి షారుక్, ఉపాధ్యక్షులు, దోన్ వాన్ బాలాజీ, కోడి సైదులు, జనరల్ సెక్రెటరీ కప్పల ఉపేందర్, గౌరవ సలహాదారులు ఫణీంద్ర, ముజ్జుభాయ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో భారతీయ జనతా పార్టీ. కార్యాలయం నందు.మండల అధ్యక్షులు.నూప.రమేష్.అధ్యక్షతన. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం. చేయడమైనది.జనగణనలో కులగణనన చేర్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు.నారని 1931 తర్వాత దేశ చరిత్రలో ఇదే తొలిసారి కేంద్రం కులగణనపై స్పష్టమైన ప్రకటన చేసింది. దేశంలోని అనేక వర్గాలకు ఈ నిర్ణయం న్యాయాన్ని చేకూర్చనుంది. సమాజంలోని వాస్తవిక పరిస్థితులను పసిగట్టి, సముచిత ప్రాతినిధ్యం కల్పించే మార్గాన్ని ఇది తెరిచినట్టే.ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో సుమారు 55% జనాభా ఓ బి సి లుగా ఉన్నారన్న అంచనాలున్నా, వారి స్థితిగతులపై అధికారిక గణాంకాలు లేవు. పేదలు, వంచిత వర్గాల డేటా లేనిది, విధానాలు లక్ష్యాన్ని మిస్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కులగణన వాస్తవాల వెలుగులోకి తీసుకురానుంది.ఈ నిర్ణయం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల దాకా చేరే అవకాశం ఉంది. నిస్సందేహంగా ఇది సామాజిక సమతా సాధనలో మైలురాయి. దీనివల్ల వృద్ధి, ప్రగతిలో భాగస్వామ్యం కల్పించే మార్గాలు విస్తృతంగా మారనున్నాయి. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్. బాబా పాహీం. మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు. గూనూరు రమణ. సీనియర్ నాయకులు. బత్తుల వెంకటేశ్వర్లు. బంధం మధు. శ్రీనివాస చారి. ఈర్ప సుబ్బారావు. కుప్ప మాధవరావు. సుక్క శివ.విశ్వనాథం.ఈర్ప.జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠ నిర్మాణానికి దాతల సహకారం మరువలేనిది.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 01:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ విశ్వ మందిరం గుంటూరు పిఠాధిపతుల ఆశీస్సులతో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనము శ్రీ షిరిడి సాయిబాబా పంచవటి సహిత దేవాలయ నిర్మాణానికి స హృదయంతో ఎందరో భక్తులు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందిస్తున్నారు. మా మనవరాలు చిరంజీవి విశ్వజ శ్రీ జిన్నారం పెద్దగొని శ్రీనివాస్ గౌడ్ మరియు శ్రీమతి స్వరాజ్యలక్ష్మి కుమార్తె బివిఆర్టిఐ నుండి ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని గత నెలలొ అమెజాన్ గ్రూప్ కంపెనీలో చేరి తన మొట్టమొదటి నెల ఆదాయం నుండి పదివేల రూపాయలను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ కు అందజేశారు చిరంజీవి విశ్వజ ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆ దత్తాత్రేయమా స్వామి ఆశీస్సులు సదా వర్షించాలని ప్రార్థిస్తూ చిరంజీవి విశ్వజను ఆశీర్వదిస్తూ అభినందిస్తున్నాను. శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరూ చిరంజీవి విశ్వజకు హార్దిక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అధ్యక్షులు

సల్ల నరసింహ యాదవ్ మేడిపల్లి మండలం
1 ఏప్రిల్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్, దేవేంద్ర నగర్ ఫేస్2 అంబేద్కర్ నగర్ కార్మికులతో దేవేందర్ నగర్ ఫేస్ 2లో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు, దేవేందర్ పేస్టు కాలనీ అధ్యక్షులు సల్ల నరసింహ ఆధ్వర్యంలో జండా వందన ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు ఇస్రాం కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని లేనిచో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ కూడా మీరు అనర్హులు అనిఆయన అన్నారు .ఇంకా అసంఘటిత రంగంలో పనిచేస్తూ కార్మికులంతా ఏకమై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధించడానికి మనమంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సల్ల నరసింహ మాట్లాడుతూ గతంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చాలామంది కార్మికులు త్యాగాల ఫలితంగా ఈరోజు మనం అన్ని రంగాల్లో ఉదాహరణకు మున్సిపాలిటీ , సినిమా ,పరిశ్రమలు, హాస్పిటల్స్ ,షాపింగ్ మాల్స్, ఇలా అనేక రంగాల్లో కార్మికులకు నియమిత పని విధానాన్ని తీసుకొచ్చి వారికి ఉద్యోగ భద్రత కల్పించినందుకు కార్మికులంతా ఏకమై మేడే కార్యక్రమం ఒక పండుగలా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మల్లేష్ ,క్యాషియర్ సతీష్, కోశాధికారి వడవెల్లి వేణు సలహాదారు కురురుకుల రాజు, ముఖ్య సలహాదారులు కే రాఘవులు, కోరుమల్లు కార్యవర్గ సభ్యులు భాస్కర్ ,టి రవి ,బి అశోక్, డి శ్రీనివాస్, ఎం రాజు ,పి ఇస్తారి ,జి కరుణాకర్, ఎం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాల నిర్మూలనకు మత పెద్దల సహకారం కీలకం

బాల్యవివాహాలను నిర్మూలించాలంటే సమిష్టి బాధ్యత అవసరం
అశ్రీత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం రంగారెడ్డి జిల్లా, మే 1(ప్రజా గొంతుక)



బాల్యవివాహాల నిర్మూలన కోసం మత పెద్దల భాగస్వామ్యం అత్యంత కీలకమని అశ్రీత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజు వెల్లడించాడు. చట్టాలు ఉన్నా, ప్రభుత్వ ప్రచారాలు ఉన్నా, సమాజంలో ఈ సమస్యను ఎదుర్కోవాలంటే మత నాయకుల మార్గనిర్దేశం తప్పనిసరి అని స్పష్టం చేశాడు.స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల ప్రముఖులు పాల్గొన్నారు. బాల్యవివాహాల వల్ల బాలలపై పడే శారీరక, మానసిక భారాన్ని సమాజం అర్థం చేసుకోవాలి అని ఆయన పిలుపునిచ్చాడు. ప్రజల నమ్మకం మత పెద్దల మాటలపై ఎక్కువగా ఉంటుందని, అందుకే వీరిని ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేసుకుంటున్నామని తెలిపారు.విలేకరుల సమావేశంలో హిందూ మత ప్రతినిధి సత నారాయణ పండు మాట్లాడుతూ ,బాల్యవివాహాలు మన సంస్కృతి కాదు. మానవతా దృష్టితో చూసినప్పుడు ఇది ఒక అన్యాయం. చిన్నారుల భవిష్యత్‌ను సమర్థంగా తీర్చిదిద్దాలంటే వారిని విద్యావంతులుగా, పరిణతులతో ఎదిగే వరకు పెంపకం జరగాలి. మతపరంగా కూడా ఇది నైతిక బాధ్యతగా భావించాలి.ముస్లిం మత ప్రతినిధి ఖలీల్ ఉర్ రెహ్మాన్ పేర్కొంటూ ,ఇస్లాం మతంలో వివాహానికి మానసిక, శారీరక పరిపక్వత తప్పనిసరి. చిన్న వయస్సులో జరిపే పెళ్లిళ్లు ఆ మతశాస్త్రానికి విరుద్ధం. బాలికల మీద శారీరకంగా, మానసికంగా నష్టాలు కలిగించే వివాహాలకు మతం పేరు చెప్పి సమర్థన ఇవ్వడం అప్రామాణికం.చర్చ్ ప్రతినిధి సిస్టర్ సుధారాణి అభిప్రాయపడుతూ ,ప్రతి మతంలోనూ సమానత్వం, భద్రత, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయి. బాలికలకు చిన్న వయస్సులో వివాహం చేయడం అంటే వారి జీవితాన్ని అడ్డంకుల బాటలో నెట్టడం. బదులుగా వారికి విద్యా అవకాశాలు కల్పించి, స్వయం సమర్థులుగా మారేలా ప్రోత్సహించాలి.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్యాం సుందర్, శ్రీవర్, విపర్వతాలు, అశ్రీత సంస్థ సిబ్బంది అనిత, నాగమణి, రాధేశ్యాం, అజ్ పాల్గొన్నారు.ప్రతీ ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలన కోసం తమవంతు పాత్రను నిర్వర్తిస్తామని, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# అధిక పని గంటలు కార్మిక రక్తాన్ని పీల్చిపిప్పి చేయడమే

మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ
ప్రజా గొంతుక మే 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి:

ములకలపల్లి:మండల వ్యాప్తంగా 139 వ మేడే కార్యక్రమాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముకమామిడి,తిమ్మంపేట,కమలాపురం,చలమన్ నగర్,రాచ్చన్న గూడెం సెంటర్లలో మే డే కార్యక్రమాలు నిర్వహించి.ఈ సందర్భంగా మేడే జెండాను కార్మిక సంఘ మరియు హమాలి సంఘ నాయకులు ఆవిష్కరించడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మరియు మాస్ లైన్ మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ..139 వ మే డే స్ఫూర్తిని తీసుకొని పని గంటల పెంపుదలను,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్సను తిప్పి కొట్టాలని,లివింగ్ వేతనాల సాధనకై,కనీస పెన్షన్ కై కార్మికులందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది.1886 మే ఒకటి న పాలక వర్గాల దమనకాండలో అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం రక్తం చిందించింది.ఉరికొయ్యాలను సైతం లెక్క చేయ



సాధించిన పోరాట ఫలితమే.8 గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చింది అని,చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలనీ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.నేడు యాంత్రికరణతో శ్రమికుడు ఎనిమిది గంటల పనిని నాలుగు గంటలకు కూడా చేసిన సరిపోతుంది.కానీ పెట్టుబడుదారులు నేడు కార్మిక రక్తాన్ని మరింత పీల్చిపిప్పి చేసి,సంపద పోగు చేసుకోవడానికి 12 గంటలు పని పెంపుదల ముందుకు తీసుకొస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ లో పని గంటలు పెంపు ప్రతిపాదించారు.అధిక పనిగంటల తో శ్రమజీవుల రక్తాన్ని పీల్చి పిప్పి చేసే లక్ష్యం తప్ప మరొకటి కాదు.ఎనిమిది గంటల పనితోనే పరిశ్రమిక వేత్తలు గణనీయంగా అభివృద్ధి అయ్యారు.ప్రపంచంలోనే ఆదాని మూడవ స్థానానికి,దేశంలో అంబానీ అత్యంత సంపద గల వారిగా నిలిచారు.12 గంటల పనితో ఎంతో అభివృద్ధి కావాలనుకున్నారు,ఇప్పటికే 70 శాతం దేశ సంపద కేవలం 5 శాతం గల ధనికుల చేతుల్లో ఉందని,30 శాతం సంపద 95 శాతం గల ప్రజల చేతుల్లో ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి.ఈ స్థితిలో పని గంటలు పెంపను మేడే స్ఫూర్తితో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.139 వ మేడే సందర్భంగా కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ రేషన్ కై,సమాన పనికి సమాన వేతనంకై,ఉద్యోగ సామాజిక భద్రతకై,జీవించడానికి సరిపడే లీవింగ్ వేతనానికై,పిఎఫ్ ఈఎస్ఐ మరియు సంక్షేమ బోర్డుకై పోరాడాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోరుతూ మే డే ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు కార్మిక సంఘ మండల కార్యదర్శి శాస్త్ర శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,పుప్పాల నాగేశ్వరరావు,బండారు నాగేంద్రబాబు,పద్దం లక్ష్మణరావు హమాలీ సంఘ నాయకులు బత్తుల ఆంజనేయులు గడ్డిగుర్ల ఐలయ్య పార్టీ గ్రామ కమిటీ నాయకులు కీసరి బాబురావు కొంద్రు శ్రీను కీసరి గోపాలరావు కనితి వెంకటేశ్వర్లు కొర్సా రాంబాబు.మడకం ఎర్రన్న,కారం పండు,మడకం రవి,మడకం అది,సవాళ్ల శివ తిమ్మంపేట గ్రామ కమిటీ కార్యదర్శి చుక్కా వెంకన్న,సీనియర్ నాయకులు ఊటుకూరి జోగానందం,కోటోజి ఆదిలక్ష్మి,కదారి మంగమ్మ,గ్రామ నాయకులు పోతుగంటి లక్ష్మయ్య,చుక్కా శ్రీను,రాయల నారాయణ లింగంపల్లి మధు, వనమా వరప్రసాద్, కోటోజి సుధాకర్, పుట్టతోగు గ్రామ కమిటీ కార్యదర్శి సున్నం కృష్ణ తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# బిజ్వారంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో - ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)



మల్దకల్ మండలం లోని బిజ్వారం గ్రామంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ చేసి, కార్మిక జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ తిరుమలేష్ పాల్గొని లికార్మికుల జీవితాలలో వెలుగు నింపిన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ గారి కృషి వెలకట్టలేనిది మరువలేనిది అని మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు కార్మికుల కష్టార్జితంలో లింగ బేధం మార్పు లేకుండా సమాన పనికి సమాన వేతనం అంటూ పని గంటల వేళలు 12 గంటల నుండి 8 గంటల వరకు వుండాల్సిందేననని పోరాడి తగ్గింపు చేసిన మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. వేతన చెల్లింపు చట్టం, ఉద్యోగ సవరణ చట్టం, కార్మికుల పరిహార చట్టం,మహిళలకు ప్రసూతి ప్రయోజన చట్టం,బాల కార్మిక రక్షణ చట్టం, ఇలా కార్మిక లోకానికి మరెన్నో చట్టాలను చేపట్టి కార్మిక జీవితాలలో వెలుగు నింపిన సూర్యచంద్రుడు అంబేద్కర్ అని కొనియాడారు.ప్రతి ఒక్క కార్మికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు పి.వెంకటేష్,బిజ్వారం కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు పి.మోషన్న,సలహాదారులు పి.కిష్టన్న,ఎస్.రాజనందం,కార్మిక సంఘం సభ్యులు ఎస్.మల్లి,ఎస్.వి.రాజు,ఎస్.గోవింద్,ఎస్.దేవన్న,వడ్డే నరేష్,ఎస్. భీమన్న,పి.లింగరాజు,వడ్డే గోపాల్,వడ్డే పరుష రాముడు,వడ్డే మనోహర్,ఎస్.దేవరాజు,పి జమ్మన్న,ఎస్.సవారన్న తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల మూడున పార్టీలకు అతీతంగా ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మంచిర్యాల బందు

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

మంచిర్యాల గురువారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించినారుఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీన జమ్ముకాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల వాడిని ఖండిస్తూ . శనివారం మూడవ తేదీన మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ పిలుపు ఇచ్చారు.. ఈ బంద్ కు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు, అన్ని వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్, స్వచ్ఛందంగా పాటించాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిసర్వే నెంబర్ 63/ 30 లో బేస్మెంట్ నిర్మాణం

మేడిపల్లి మండలం 1 మే 20 2025 ప్రజా గొంతుకు ప్రతినిధి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ, డివిజన్ లో అంబేద్కర్ నగర్ పేస్- 3 లో సర్వే నెంబర్ 63/ 30 లో ప్రభుత్వ భూమిలో గత మూడు రోజుల క్రింద బేస్మెంట్ కట్టడం జరిగింది. రెవెన్యూ అధికారులు బేస్మెంట్ ను చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు కంటికి కనిపిస్తున్న కనిపించని ధోరణిలో వెళ్ళిపోతున్న రెవెన్యూ సిబ్బంది. రెవెన్యూ అధికారుల కను సైగల్ లోనే భూ కబ్జాలు జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు.



## పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 01 :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రోజున పదవ తరగతి ఫలితాలను విడుదల చేయడం జరిగింది. నర్సాపూర్ నియోజకవర్గంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హార్దిక శు భాకాంక్షలు.ఇంటర్ మీడియట్ దశ మీ జీవితంలో మలుపు తిరిగే దశ మంచి మార్గం వైపుగా వెళ్ళాలి చెడు వ్యసనాలకు బానిసలూ కాకుండా జీవితంలో ఒక లక్ష్యం నిర్ణహించుకొని,లక్ష్యం సాదించే దిశగా భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగేవిధంగా నిర్ణయం తీసుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనే విదంగా ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు, నర్సాపూర్ నియోజకవర్గ ప్రాంతానికి, మీ గ్రామానికి, మీ తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, మీజాతీయ మానవ హక్కుల కమిటీ శివంపేట మండల అధ్యక్షులు సంద్ర సుదర్శనంమెదక్ జిల్లాతెలంగాణ.

## తరిగొప్పుల హమాలి సంఘం భవనానికిఐదులక్షలు మంజూరు

తరిగొప్పుల మండలం 1 మే.2025 ప్రజా గొంతుక ప్రతినిధి,

తరిగొప్పుల మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ అర్జుల సుధాకర్ రెడ్డి ,అక్కరాజపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జొన్న గొని కిష్టయ్య తో కలిసి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామకూర కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది .ఈ సందర్భంగా జొన్న గొని కృష్ణయ్య కుమారుని వివాహానికి ఆహ్వానిస్తూ పత్రికను ఇవ్వడం జరిగినది .తరిగొప్పుల మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్లమెంట్ సభ్యులు చామకూర కిరణ్ కుమార్ రెడ్డితో చర్చించడం జరిగినది .ఈ సందర్భంగా తరిగొప్పుల హమాలి సంఘం భవనానికి ఐదు లక్షల మంజూరు అయిందని భవనానికి సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని మాకు హామీ ఇవ్వడం జరిగినది.



# కార్మిక హక్కుల దీక్షా దినం మేడే

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మరియు సిఐటియుచౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో జెండాలను ఎగురవేస్తూ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లెబోయిన సుగుణమ్మ కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబానికి సీతారాములు చేతుల మీదుగా10.000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల దీక్ష దినం మే డే అని అన్నారు.అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తాం.నయా ఉదారవాద. విధానాలను ప్రతికటిద్దాం అని పిలుపునిచ్చారు.మే డే ను ఒక పండగల కాకుండా దీక్ష దినంగా జరపాలని మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల కార్పొరేట్ మతోన్మాదుల.దోపిడి దాడులు. అణిచివేతలు. వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ విజయానికి చిహ్నం. కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని అన్నారు బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుబెట్ట చూస్తుందని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మతోన్మాద. కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల .మత. ప్రాంతీయ .వైశ్యామ్యాలు. దురంకార దూరనులు పెరుగుతున్నాయని అన్నారు. ఇవి కార్మిక వర్గా ఐక్యతకు విశాల కార్మికు ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయి. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని అన్నారు .కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక పెట్టుబడిదారీ అనుకూల .కార్పోరేట్. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యేకించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని. ప్రజల ఆస్తుల ను ప్రవేట్ పరం చేయరాదని. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని. రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలని అన్నారు .పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు ఎండి పాషా అధ్యక్షతన పార్టీ ఆఫీసులో సభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి.గంగాదేవి సైదులు. గోశిక కరుణాకర్ ఆదిమూలం నందీశ్వర్.బత్తుల దాసు. మాంద్ర శ్రీను.భవన కార్మిక సంఘం అధ్యక్షులు గుణముని రాములు. ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివ నాయకులు నెల కంటి నరసింహ.బండారు నరసింహ.దండ అరుణ్ కుమార్. గోపగోని లక్ష్మణ్. ఎండి కాయుం.ఉష్కాగుల శ్రీనివాస్. గోశిక స్వామి. సప్పిడి శ్రీనివాసరెడ్డి. ఉష్కాగుల రమేష్. ఎండి రేష్మ. తూర్పునూరు మల్లేశం .కందగట్ల ఆనంద్. చికూరి ఈ దయ. జాజుల బిక్షపతి .గజ్జల రాజు. గుణముని స్వామి. గంగమ్మ. బావ ద్లపల్లి స్వామి. సిహెచ్ పాండు. దాడి సురేందర్ రెడ్డి . బొడ్డు రాజు. తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనగణన కులగణన చేపడుతున్న ప్రధాన మంత్రి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి సారధ్యంలో దేశంలో జనగణన మరియు కులగణన చేపడుతున్న సందర్భంగా నరేంద్ర మోడీ కి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేయనైనది.1931 సంవత్సరం తదుపరి ఈ మొత్తం ప్రక్రియ ప్రారంభమవుతుంది అనేక పార్టీలు ప్రభుత్వాలు హామీలు ఇచ్చాయి తప్ప ఆచరణలో చూపలేదు కొన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తప్పులు తడకగా కుల గనన చేసి గొప్పలు చెప్పుకుంటున్న నాయకులుముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక కులాలను కొన్ని మతాలను లేకుండా చూయించారు.తెలంగాణ రాష్ట్రంలో వేలాది చర్చిలు ఉన్నవి కానీ కులగణన లో రాష్ట్రంలో క్రిస్టియన్ ఒకరు కూడా లేకపోవడం.ఈ కాంగ్రెస్ ఓటు బ్యాంకు కులగణనన అని రాష్ట్ర ప్రజలకు అర్థం అయినది.క్రిస్టియన్ లోకి మారిన వారిని ఎస్సీగా గుర్తించకపోవడం ఎస్సీ, బిసి కులాల విద్యావంతులకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది.మైనార్టీలలో లక్షలాది మందిని లెక్కలోకి చూపకపోవడం మైనార్టీ ముస్లింలలో కులాలను చూయించకపోవడం ఈ కాంగ్రెస్ కులగననతో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ జనగణన కులగనన విశ్వక్షపాతంగా చేయించి అన్ని మతాల అన్ని కులాల అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగే విధంగా జన గణన నిష్పక్షపాతంగా జరిగే విధంగా చేయాలని చౌటుప్పల్ బిజెపి పార్టీ కోరుచున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం కొన్ని వర్గాలకే న్యాయం జరిగే విధంగా చేసిన తప్పుల తడక కులగణనని ఎండ కట్టాలని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వానికి మరియు సంబంధిత అధికారులకు సూచిస్తున్నది.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ ,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి ,ఉబ్బు బిక్షపతి ,బాతరాజు సత్యం, గొడుగు వెంకటేశంగౌడ్,కాసుల వెంకటేశం గౌడ్, కడవేరు పాండు,కట్ట కృష్ణ, కడారి ఐలయ్య యాదవ్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, అమృతం దశరథ, పబ్బు కుమార్, కంచర్ల వెంకట్ రెడ్డి, బాతరాజు సంజీవ, ఓరగంటి భాను,గంజి నాగరాజు, గుండేపల్లి వెంకటరెడ్డి, ఇటికాల దామోదర్ రెడ్డి, వంగాల రమాకాంత్, బాతరాజు లింగస్వామి, తూర్పునూరి శ్రీశైలం,సన్నీ, బాత రాజు శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరెడ్డి గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

దేప శ్యాంసుందర్ ముదిరాజ్ (నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు మరియు మాజీ వార్డు మెంబర్)
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

దివంగత మాజీ హెూంశాఖ మంత్రి వర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు మరియు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్.అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ మాధవ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని అన్నారు. అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి ఎనలేని కృషి చేశారని, దండు మల్కాపూర్ గ్రామం ఇంత అభివృద్ధి పథంలో ఉందంటే ఆనాడు మాధవరెడ్డి చేసిన పనులు మరియు అయన ఆశయ సాధనకై దండు మల్కాపూర్ గ్రామానికి వారి సతీమణి ఉమా మాధవరెడ్డి పంపిణీ చేసినటువంటి ఘాట్ కంచె భూముల పంపిణి గ్రామానికి బిక్ష అని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలన్ని నిదర్శనమని అన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల్లోకీ ఎదిగిన మాధవరెడ్డి జీవితం నేటి తరం యువతకు ఆదర్శమని మాధవరెడ్డి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అభిమానులు దేప నాగేష్,బుర్ర అయోధ్య, యండి షాదిక్,పబ్బ శ్రీనివాస్, సుంకరిసత్యనారాయణ,పటెల్ వెంకట్ రెడ్డి,గుర్రం అంజయ్య, ఎలంకి వెంకటయ్య,రాచర్ల భద్రయ్య, చింతకింది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# శంషాబాద్‌లోఘనంగా మేడే వేడుకలు

శంషాబాద్ లేబర్ అడ్డ వద్ద జెండా ఆవిష్కరణ కార్మికుల హక్కుల కోసం ఉద్యమం అవసరం అని నాయకుల పిలుపు
. కార్మికుల ఐక్యతే వారి శక్తి %-% పానుగంటి పర్వతాలు కనీస వేతనాల కోసం ప్రభుత్వాన్ని కట్టడి చేయాలి %-% రాచమల్ల యాదగిరి
భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి %-% నర్రగిరి కార్మిక సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి %-% అన్నెపు ప్రభు
. మే డే వేడుకల్లో పెద్ద ఎత్తున కార్మికుల హాజరు. సంఘటిత పోరాటం ద్వారానే కార్మికుల ఆకాంక్షలు నెరవేర్చగలము %-% నాయకుల సమ్మె శంఖం
ప్రజా గొంతుక/రంగా రెడ్డి బ్యూరో/శంషాబాద్,



మే 1: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ లేబర్ అడ్డ వద్ద మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగింది.నాయకుల హాజరుతో కార్యక్రమానికి వైభవంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమితి సభ్యుడు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పానుగంటి పర్వతాలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల పార్టీ కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు, మండల అధ్యక్షుడు రాజు, మండల కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.కార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు మార్గం %-% పానుగంటి పర్వతాలుఈ సందర్భంగా మాట్లాడిన పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, "కార్మికులు సొంత హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలి. కార్మికుల ఐక్యతే వారి శక్తి. ప్రభుత్వం ప్రైవేటీకరణను పెంచుతూ కార్మికుల హక్కులను క్రమంగా హరిస్తోంది. దీనిపై శక్తివంతమైన ఉద్యమం అవసరం" అన్నారు.కార్మికుల స్థితిగతులు మార్చడానికి సంఘటిత పోరాటమే దారి చూపుతుంది %-% రాచమల్ల యాదగిరి.రాచమల్ల యాదగిరి మాట్లాడుతూ, "ఇప్పటికీ అనేక కార్మికులు కనీస వేతనాలు లేకుండా శ్రమిస్తున్నారు. మే డే అనేది గుర్తుచేసే రోజు మాత్రమే కాకుండా, కార్యాచరణకు ప్రేరణ కలిగించే రోజు కావాలి" అని పేర్కొన్నారు.భవన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి %-% నర్రగిరినర్రగిరి మాట్లాడుతూ, "భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసౌకర్యాల్లో జీవిస్తున్నారు. వారు ప్రభుత్వ పథకాలకు నేరుగా లబ్ధిదారులు కావాలి. కార్మిక సంక్షేమ బోర్డు నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి" అని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ బాధ్యతగా నిలుస్తోంది %-% అన్నెపు ప్రభుఅన్నెపు ప్రభు మాట్లాడుతూ, "ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై కఠినంగా పోరాడుతోంది. ప్రతి రంగంలో కార్మికుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రతి కార్మికుడు సంఘంలో చేరి ఈ పోరాటానికి బలాన్నివ్వాలి" అన్నారు.కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉండాలి %-% నాయకులు,కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు మాట్లాడుతూ, శ్రమదానానికి గౌరవం కల్పించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. మే డే రోజును ఒక వేడుకలా కాకుండా, శ్రమ జీవుల హక్కుల సాధనకు ఓ క్షణంగా భావించాలని పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో కార్మికుల హాజరు,ఈ కార్యక్రమానికి శంషాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై, జెండా ఆవిష్కరణ అనంతరం నేతల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా "కార్మికులే దేశానికి మద్దతు దారులు", "ఐక్యతే విజయానికి మార్గం" వంటి నినాదాలతో వాతావరణం మార్మోగింది

## వెలలేనిదికలం.విలువైనది అక్షరబలం

కార్మిక హక్కుల సాధనలో పాత్రికేయులదే ప్రధాన పాత్ర పత్రికా వర్గానికి మే డే శుభాకాంక్షలు %-% కాంగ్రెస్ నాయకులు షాద్‌నగర్, మే01(ప్రజా గొంతుక)



"మీ కలం వెలలేనిది... మీ అక్షర బలం విలువైనది" అని జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో, పాత్రికేయులు జర్నలిస్ట్ కాజా భాషా,సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ, "కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. కాజా భాషా, ఎప్పటికప్పుడు నిజాయితీతో వార్తలను ప్రజల ముందుంచుతున్నారు" అని తెలిపారు.గిరిజన కోఆర్డినేటర్ పి. రఘు పేర్కొంటూ, "కార్మిక హక్కుల సాధనలో పాత్రికేయులు ముఖ్యమైన మార్గదర్శకులవుగా నిలుస్తున్నారు. కాజా భాషా లాంటి జర్నలిస్టులు నేటి సమాజానికి ఆదర్శం" అని అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ, "వారి అక్షర పోరాటం కార్మికుల మనోధైర్యాన్ని పెంపొందిస్తోంది. కాజా భాషా లాంటి కలం సైనికులు ఉన్నందుకు మేము గర్విస్తున్నాం" అన్నారు.ఈ కార్యక్రమంలో బాలరాజు గౌడ్, మైనారిటీ నాయకుడు ఇబ్రహీం, అగ్గనూరు బస్వం తదితరులు పాల్గొని, మీడియా ప్రతినిధులకు పుష్పగుచ్చాలు అందించి మే డే శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయుల కృషికి సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపినట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులను సత్కరించిన ప్రధానోపాధ్యాయులు ఎం సమ్మయ్య సర్కారు పాఠశాల పదో తరగతి ఫలితాలలో మెరిసిన విద్యాకుసుమాల ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



కోరపల్లి హై స్కూల్ లోని విద్యార్థినీ విద్యార్థులు జమ్మికుంట మండలంలో టాపర్గా నిలిచారు ప్రధాన ఉపాధ్యాయులు ఏం సమ్మయ్య మరియు ఉపాధ్యాయులు రాజయ్య దేవదాస్ శ్రీనివాస్ నరహరి రవికాంత్ రాజు పద్మ శ్రీనివాస్ కుమార్ విజయేందర్ రెడ్డి సంపత్ ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలియజేశారు కోరపల్లి గ్రామ విద్యార్థి గిరవేనా స్పందనను మండల టాపరుగా కార్పొరేషన్ పాఠశాలలకు తక్కువ కాదని నిరూపించిన విద్యార్థిని ఉపాధ్యాయులకు గౌరవాన్ని తెచ్చి పెట్టిందని గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులు అందరూ కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పింగిలి శ్రీనివాస్ గిరవేణ శ్రీనివాస్ పుల్లూరి కుమార్ జంపయ్య బక్కతట్ల శ్రీనివాస్ తదితరులు నాయకులు అందరూ మాట్లాడుతూ ఉపాధ్యాయుల స్ఫూర్తితోనే విద్యార్థులు ప్రతిభను చాటారని ఉపాధ్యాయుల ప్రోత్సాహం విద్యార్థులకు అవసరమని విద్యార్థులందరూ కూడా ఇకముందు ఉన్నత చదువులలో అద్భుతంగా రాణించాలని కోరుతూ విద్యార్థులను ఘనంగా సత్కరించారు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మీద ఏమన్నా అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు
ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

రామకృష్ణాపూర్ గురువారం మున్సిపాల్ కమిషనర్ గద్దె రాజు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల లిస్టులో అభ్యంతరాలు ఏమన్నా ఉంటే మే 1 నుండి నుండి ఏడు వరకు లిఖితపూర్వకంగా మున్సిపాల్ కార్యాలయంలో తెలియజేయాలని పంపిణీకి సిద్ధంగా ఉన్న 236 ఇండ్లకు 285 మందిని ఎంపిక చేసి లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు కాగా అర్హుల లిస్టులో తమ పేర్ల లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తమకు సమాచారం వచ్చిందని ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని పారదర్శకంగా అర్హులకు అందరికీ లక్కీ డ్రా ద్వారా పంపిణీ చేస్తామని తెలియజేసినారు



## నియోజకవర్గ టాపర్గా శ్రీ చైతన్య విద్యార్థి

586 మార్కులతో సాయి అచ్యుత్ రామ్ ఘన విజయం
విద్యార్థిని సత్కరించిన మండల విద్యాధికారి మంజుల రాణి
జడ్చర్ల, మే 1 (ప్రజా గొంతుక):

పదవ తరగతి పరీక్షల్లో జడ్చర్ల నియోజకవర్గం నుండి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి సాయి అచ్యుత్ రామ్ అత్యుత్తమంగా 586 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానాన్ని సంపాదించాడు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సజీలా పర్వీన్ ఒక ప్రకటనలో తెలిపారు.100 శాతం విజయాలు %-% శ్రీ చైతన్యకు ఘనత,పాఠశాల విద్యార్థులు 100 శాతం విజయాన్ని నమోదు చేయడంతో ఉపాధ్యాయ వర్గంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీమతి మంజులరాణి, ఏజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘుబాబు, ఏఓ నరేష్, డీన్ విజయవర్ధన్ రెడ్డి, పదవ తరగతి ఇన్‌చార్జ్ జయప్రకాష్, 'సి' బ్యాచ్ ఇన్‌చార్జ్ స్రవంతి తదితరులు విజేతల్ని అభినందించారు.పుష్పగుఛాలు %-% శాలువాలతో సత్కారం,ఈ సందర్భంగా అచ్యుత్ రామ్‌ను పుష్పగుఛం అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందోత్సవాలు జరిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు. విజేత విద్యార్థి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు




## వాలీబాల్ వేసవి అండర్ 14 క్రీడాకారుల శిక్షణ శిబిరం.

ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే, 01 :

వాలీబాల్ వేసవి అండర్ 14 క్రీడాకారుల శిక్షణ శిబిరాన్ని మెదక్ జిల్లా శివంపేట మండలం, గోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి గురువారం ప్రారంభించారు క్రీడాకారులతో కాసేపు వాలీబాల్ ప్రాక్టీస్ చేశారు ఈ సందర్భంగా వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా క్రీడలు మరుగున పడిపోయాయని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వాలీబాల్ అండర్ 14 శిక్షణ శిబిరం సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జిన్నారం మహిపాల్ రెడ్డి, కే రవీందర్ చారి, ఏర్పాటు చేయడంతో చిన్నారులు వక్రమార్గం చూడకుండా వాలీబాల్ క్రీడపై మక్కువ పెంచుకొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, హనుమంత్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, కుంట లక్ష్మణ్, తదితర సీనియర్ క్రీడాకారులతో పాటు జూనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట:




జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకల ను పురస్కరించుకొని జెండాను ఎగురవేసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాకు నగరంలో పని గుంట పని గంటలు తగ్గించాలని కోరుతూ కార్మికుల ప్రాణ త్యాగ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవంను కార్మికులు పండుగగా ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్సీ సైదులు, యూనియన్ సెక్రటరీ వి సేవియా, ఎండి జలీల్, ఏఐటీయూసీ నాయకులు దంతాల రాంబాబు, చామల అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సౌజన్యంతో ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి తాగునీటి సరఫరా

ప్రజా గొంతుక న్యూస్ మే1/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(రామవరం) కొత్తగూడెం ఏరియా సింగరేణి సంస్థ మానవతా దృక్పథంతో ప్రభుత్వ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి త్రాగునీటి సదుపాయం కల్పించింది. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటుకు సరైన నీటి సరఫరా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బోరు నీటితో ప్లాంట్ తరచుగా పాడవుతోందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుకు విన్నవించారు.దీనిపై తక్షణమే స్పందించిన జిఎం ఎం. షాలేం రాజు, ఆసుపత్రికి త్రాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని సంబంధిత సివిల్ అధికారులను ఆదేశించారు. దాదాపు లక్ష రూపాయల వ్యయంతో రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డ నుండి నూతన త్రాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసినట్లు జిఎం తెలియజేశారుఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పైప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసిన ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని ఆయన అభినందించారు. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ తాగునీటి సదుపాయం అందుబాటులోకి రావడంతో, ఆసుపత్రిలోని రోగులకు స్వచ్ఛమైన త్రాగునీరు లభించనుందని, ఆర్ఓ ప్లాంట్ కూడా ఇకపై ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేస్తుందని ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# సూర్యాపేటలో పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థ ప్రార్థన సమావేశం

టి. పి. సి. సి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లంప్రభాకర్ రెడ్డి తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఏ. ఐ. సి. సి జాతీయ నాయకులు రెవ. డా. జాన్ బెన్నీ లింగం ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట:



సూర్యాపేట పట్టణ కేంద్రం శాంతినగర్ నందు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్ద ప్రత్యేక ప్రార్థన సమావేశం ఘనగా నిర్వహించి వెయ్యి మంది కి అన్న దాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులు బిషప్ జాషువా మండపల్లి హైదరాబాద్,అల్లం ప్రభాకర్ రెడ్డి టి. పి. సి. సి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏ. ఐ. సి. సి జాతీయ అధ్యక్షులు రెవ. జాన్ బెన్నీ లింగం, సి. సి. టి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోకల అశోక్,యు. ఐసీ. జె ఏ సి జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని సంతాపం తెలుపుతూ మంచి వక్తను సమాజం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కె. వి. పి. యస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ గడ్డం డేవిడ్ రాజు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, కోదాడ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా, తుంగతుర్తి అధ్యక్షులు రెవ. బాకీ పరంజ్యోతి, హుజూర్నగర్ చైర్మన్ రెవ. తలకప్పల సుధాకర్,పాస్టర్ ఉటుకూరి రాజు, రెవ. బాబు రావు, రెవ. ధరవత్ లాకునాయక్, బ్రదర్ బొజ్జ ప్రశాంత్,రెవ. ఎర్పుల క్రిస్టోఫర్, సుందర్ రావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర క్యాబినెట్లో కుల గణన చేయడం ఆనందదాయకం... సోక్కం అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్//



ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ లో దేశంలో జనగణన తో పాటుగా కులగణన కూడా చేయడాన్ని కేంద్ర క్యాబినెట్ ఆమోదిన్ని స్వాగతిస్తూ నర్మెట్ట మండల కేంద్రం చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ నర్మెట్ట మండల కన్వీనర్ సొక్క%శీ% అనిల్ కుమార్ నేతృత్వంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మోదీ ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారిపై బీసీలు, దేశ ప్రజలు ఎంతో నమ్మకాన్ని సూరగొన్నారాన్ని తద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలో మనుగడ లేకుండా పోతుందని భయంతో నాటి లోకసభ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అనేక రకాలుగా దుష్ప్రచారం చేసి బీసీ కుల గణన విషయంలో కూడా దొంగ నాటకాలు ఆడడం ఇవన్నీ కూడా కేవలం చిల్లర రాజకీయాలు తప్ప 50 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉండి కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారుప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం తప్ప ప్రజలకు మేలు చేసిన పాపన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు పూలుకోలేదని అన్నారు కానీ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ఓట్ల రాజకీయం చేయకుండా ప్రజల అవసరాల కనుగుణంగా వారికి ఏది కావాలో అది చేస్తున్నారని అందులో భాగంగానే నేడు కుల గణన కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది అన్నారు.దేశంలో ప్రస్తుత పరిస్థితులను అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇండియా పాక్ యుద్ధం పైన కూడా అనేక రకాలుగా దేశాన్ని ప్రధానినీ కించపరిచే విధంగా పోస్టులు చేస్తున్నారని ఇకనైనా అలాంటి పిచ్చి పనులు మానుకోవాలని లేనిచో ప్రజలు మళ్ళీ మిమ్మల్ని షెడ్డుకు పంపించే పరిస్థితి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు మెతుకు సిద్దులు కోర్ర నరేష్,జిల్లా యువ మోర్చా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్,మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బైకాన్ రంజిత్,బూత్ అధ్యక్షులు పెండ్లి శివ,వైద్యం సుధాకర్ పాతూరి నారాయణరెడ్డి, మాలోత్ సురేష్,విజయ్, సీనియర్ నాయకులు పోలు రాజు,గంగం గాల్ రెడ్డి,మాలోత్ నాగేష్,సైదులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# గండీడ్ మండలంలో ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు

గండీడ్ మే 1 ప్రజా గొంతుక న్యూస్




మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది గండీడ్ మండల పరిధిలో సల్కర్ పేట్. బల్సుర్ గొండ. వెన్నచేడు. గ్రామాలలో మేడే ఉత్సవాలను సాంప్రదాయకంగా, మే 1 అనేది యూరోపియన్ వసంత ఉత్సవం మేడే . 1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ వర్కర్స్ కాంగ్రెస్ కార్మిక, సోషలిస్ట్ మరియు మార్క్సిస్ట్ పార్టీల కోసం రెండవ అంతర్జాతీయాన్ని స్థాపించింది. ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికవర్గ డిమాండ్లకు మద్దతుగా "గొప్ప అంతర్జాతీయ ప్రదర్శన" కోసం ఇది ఒక తీర్మానాన్ని ఆమోదించింది . 1886 మే 1న ప్రారంభమై మే 4న హేమార్కెట్ వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ ఈ తేదీని ఎంచుకుంది . ఈ ప్రదర్శన తరువాత వార్షిక కార్యక్రమంగా మారింది. రెండవ అంతర్జాతీయ 1904 ఆరవ సమావేశం, "ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క తరగతి డిమాండ్ల కోసం మరియు సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన అన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థలు మరియు అన్ని దేశాల ట్రేడ్ యూనియన్లు శక్తివంతంగా ప్రదర్శన ఇవ్వాలని " పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం ఆశన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, సేటు జిల్లా నాయకులు కురుమయ్య, ఎండి సలీం,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు కావలి నరసింహులు, ప్రధాన కార్యదర్శి పకీరయ్య, కోశాధికారి బాలు, కార్యదర్శి బసన్నగౌడ్, దస్తయ్య, జూలపల్లి వివేకానంద,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు హెచ్ వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ రాజు, సిఐటియు భీమయ్య, దత్తు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు




# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిఎంహెచ్ఓ కళావతి భాయ్.

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్



తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆర్ సీత నర్సిరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ గారు నూతన వధూవరులను ఆశీర్వదించారు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివాహ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు ఈ సందర్భంగా ఇరువురిని ఆశీర్వదించి నిండు నూరేళ్లు జీవించాలని కోరారు ఈ సందర్భంగా వచ్చిన వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ పని ఒత్తిడి ఉన్నప్పటికీ మానసిక ప్రశాంతత కోసం సన్నిహితులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో జరిగే కార్యక్రమాలకు హాజరు కావలసిన అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గుంతేటి కనకలక్ష్మి వైద్యాధికారి బి వసుంధర, టి ఎన్ జి ఓస్ నాయకులు జడ్ ఎస్ జైపాల్ విజయ్ కుమార్, నెలకొండపల్లి యూనిట్ ఉపాధ్యక్షులు కందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి....

ఎంఈఓ ప్రతాప్ రెడ్డి...ప్రజాగొంతుక (పాపన్నపేట మే 1)



ఈనెల 2వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే బాల బాలికలలు ఈ క్యాంపుకు అర్హులన్నారు. ఈ క్యాంపులో డ్రాయింగ్, క్రాఫ్ట్, కరాటే, కుట్లు, అల్లకం, డ్యాన్స్, వివిధ రకాల ఆట పాటలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనునట్లు ఆయన వెల్లడించారు. 15 రోజులపాటు కొనసాగే ఈ క్యాంప్ పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ తో పాటు మంచినీటి సౌకర్యం కల్పించనునట్లు ఆయన వివరించారు. మిగతా వివరాలకు 8500200859 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. వీటిని నేర్పడానికి అర్హత గల ఇన్స్పెక్టర్కు తమను సంప్రదించాలని వీరికి ఒకరికి రూపాయలు 3000 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు.

# వెల్మకన్నె గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన వాలీబాల్ వేసవి క్రీడ ఉచిత శిక్షణ శిబిరం : మే 1 నుండి జూన్ 6 వరకు" జిల్లా యువజన క్రీడ ప్రాధికారిక సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో " వెల్మకన్నె పాఠశాలలో వేసవికాలంలో గ్రామీణ ప్రాంతంలో వాలీబాల్ ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడినది.!

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఉప్పరగోని లింగస్వామి ) మునుగోడు :



మునుగోడు నియోజకవర్గం లోని గట్టుప్పల్ మండలం. వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన వాలీబాల్ వేసవి క్రీడా ఉచిత శిక్షణ శిబిరం: మే 1 నుండి జూన్ 6 వరకు " జిల్లా యువజన క్రీడ ప్రాధికారిక సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో " వెల్మకన్నె పాఠశాలలో వేసవికాలంలో గ్రామీణ ప్రాంతంలో వాలీబాల్ ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చాపల మారయ్య, గట్టుపల్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్. గట్టుప్పల్ మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప. సీనియర్ క్రీడాకారులు భీమనపల్లి పవన్. శివమణి. నవీన్ . మనోజ్.సాయి. రామకృష్ణ 30 మంది క్రీడాకారులు పాల్గొని సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎంపీటీసీ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసి వెల్మకన్నె గ్రామ పేరును జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో తీసుకెళ్లాలని వ్యాయామ ఉపాధ్యాయుడు పరమేశం ద్వారా . సీనియర్ క్రీడాకారుల ద్వారా మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. రావుల రమేష్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాన్ని వెల్మ కన్నె గ్రామానికి కేటాయించినందుకు డి వై ఎస్.ఓ. కుంభం నర్సిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి మండల అధ్యక్షులు ఎల్లప్ప క్రీడాకారులను ఉద్దేశించి ఇలాంటి కార్యక్రమాల ద్వారా క్రీడాకారులు మానసికంగా శారీరకంగా దృఢంగా తయారు కావాలని నేటి క్రీడాకారులు దేశానికి పట్టుకొమ్మలు అని తెలియజేశారు

# గండీడ్ మండలంలో ఘనంగా మేడే సంబరాలు

గండీడ్ మే 1ప్రజా గొంతుక న్యూస్










మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రం మరియు సల్కర్ పేట్, రంగారెడ్డిపల్లి గ్రామాలలో మేడే సందర్భంగా కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.చాలా దేశాలలో కార్మిక దినోత్సవం మే 1 తరిక్ రోజున జరుపుకుంటారు.కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారిని గౌరవించడానికి అంతర్జాతీయ కార్మిక సంఘాలు మే ఒకటి నే ప్రతిష్టాత్మక తేదిగా ఎంచుకున్నాయి అప్పటినుండి ఇది ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలోని కార్మికులకు సంఘీభావం ప్రశంసల దినంగా గుర్తించబడింది 1886లో చికాగోలో జరిగిన హై మార్కెట్ కార్యక్రమం నుండి ప్రారంభమైన కార్మిక దినోత్సవం కార్మికుల శక్తి మరియు సంఘీభావన్ని ప్రతిబింబిస్తుంది అనేక దేశాల్లో ప్రభుత్వం సెలవు దినం కార్మిక దినోత్సవం కవాతులో ప్రసంగాలు మరియు పనిలో గౌరవం మరియు కార్మికుల హక్కుల విలువలను నొక్కి చెప్పే ఇతర కార్యకలాపాలతో జరుపుకుంటారు భారత్లోని కొన్ని రాష్ట్రంలో మే డేని సెలవు దినంగా పాటిస్తారు ట్రేడ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు ఇతర ప్రదర్శనలు చేపడతాయి కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలు మెరుగు అవ్వాలన్నది చాలా కాలంగా లేబర్ యూనియన్ల ప్రధాన డిమాండ్ గా మారింది పని ప్రదేశాలలో శ్రమ విలువ సమానత్వం సాధన న్యాయం కోసమే కార్మికుల పోరాటం అలాంటి కష్టజీవులు అందరికీ ప్రభుత్వాలు న్యాయం చేయాలని పలువురు నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎపి.జితేందర్ రెడ్డి, ఉమ్మడి గండీడ్ పిఎసిఎస్ చైర్మన్ గిరామోని లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి,కె.వి.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు కురుమయ్య,టి.ఎస్.యు.టి.ఎఫ్ సీనియర్ నాయకులు సలీం, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జులపల్లి నర్సిములు, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప, పగిడ్యాల్ పిల్డ్ అసిస్టెంట్ మహమ్మదాబాద్ నర్సిములు,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట్యానాయక్, సీఐటీయూ నాయకులు జులపల్లి రాజు,గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, మోహన్ నాయక్,కే.వీ.పీ.ఎస్ మండల అధ్యక్షులు కర్రె మహేందర్, సీఐటీయూ నాయకులు పకిరయ్య, భీమన్న, రంగారెడ్డి పల్లి వివేకానంద్,మండల భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి జంగం రెడ్డిపల్లి బాలు,సల్కర్ పేట్ కార్మిక సంఘం అధ్యక్షులు గిరామోని వెంకటయ్య,కప్లాపూర్ వెంకటయ్య, సల్కర్ పేట్ వెంకటయ్య, కొమ్ము మల్లప్ప, దస్తయ్య, వెంకటేష్, సునీల్, జక్లపల్లి దత్తు తదితరులు పాల్గొన్నారు.



# రాజుపేటలో ఘనంగా ప్రపంచ కార్మి కుల దినోత్సవం

ద్విచక్రా వాహనల తో భారీ ర్యాలీ

మంగపేట // ప్రజా గొంతుక // మంగపేట మండలం రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్య క్షులు పిండిగా నా గరాజు ఉపాధ్య క్షులు శ్రీను ప్రధాన కార్యదర్శి హుస్సేన్ అధ్యక్షతన ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం నడిమి గూడెం దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుండి దగ్గర నుంచి రమణక్కపేట ఊరు చివరి వరకు భారీ ద్వి చక్ర వాహనల ర్యాలీ నిర్వహించి రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ దగ్గర నినా దాలు చే సి జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటీయూ నాయకులు రవి కార్మికులు బాలు, రమేష్,కృష్ణ,చెంచయ్య,రవి,సతీష్,వెంకటేష్,సత్యనారాయణ,సర్వేష్,కుమార స్వామి,సంతోష్, పుల్లారావు,సలీమ్, శ్రీను,నాగ సమ్మయ్య, శివ,పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత...

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్

తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామనికి చెందిని వీరబోయిన లింగయ్య ఇటీవల అనారోగ్యం బాధపడుతూ సర్జరీ చేయించుకోగా, మాజీ ఏమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ఉప్పల్ ఏమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సిపారసుతో రూ 31,500/- మంజూరు కాగా,బాదితునికి తన నివాసంలో గురువారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బాణాల బస్వా రెడ్డి, సౌడోజు రవీంద్ర చారీ, రంగాపురం రవి, జంపాల రమేష్, తిరుమలరెడ్డి రవీందర్ రెడ్డి, మందుల ఎల్లయ్య, సామ బిక్షంరెడ్డి, కందాళ సురేందర్ రెడ్డి, పేర్ల సంపత్, పేర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటింటి సర్వే

గండీడ్ మే 1 ప్రజా గొంతుక న్యూస్





మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం గోవింద్ పల్లి తండా గ్రామపంచాయతీ లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల తో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇంటింటికి వచ్చి వెరిఫికేషన్ చేసిన స్పెషల్ ఆఫీసర్. గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఐసీ సీనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ పదవి విరమణ

35 ఏళ్ల సేవా ప్రస్థానానికి ఘన స్వాగతం
కురుగంటి వెంకట బాలసుబ్రమణ్యం సన్మాన కార్యక్రమం
జడ్చర్ల, మే 1 ప్రజా గొంతుక ప్రతినిధి):



జీవిత బీమా రంగంలో 35 సంవత్సరాల పాటు అత్యుత్తమ సేవలందించిన ఎల్ఐసీ డెవలప్మెంట్ ఆఫీసర్ కురుగంటి వెంకట బాలసుబ్రమణ్యం (కేవిబి సుబ్రహ్మణ్యం) పదవీ విరమణ కార్యక్రమం జడ్చర్ల ఎల్ఐసీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. బ్రాంచ్ మేనేజర్ జగన్నాథం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఏజెంట్లను తీర్చిదిద్దిన మార్గదర్శిఈ సందరరేగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ, "సుబ్రహ్మణ్యం సంస్థకు విలక్షణమైన సేవలు అందించారు. ఎందరో ఏజెంట్లను వ్యాపార పరంగా అభివృద్ధి చేసి వారి జీవితాలకు మార్గం చూపారు," అని తెలిపారు.డెవలప్మెంట్ ఆఫీసర్లు మాట్లాడుతూ, యూనియన్ అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం అందరితో సాన్నిహిత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు.దైవసమానమైన వ్యక్తిత్వంఏజెంట్లు మాట్లాడుతూ %--% "సుబ్రహ్మణ్యం స్నేహభావం, సహాయ సహకారాలు మాకు మరిచిపోలేని అనుభవం. ఆయన శ్రీమతి భారతి,ఆధ్యాత్మిక తపన పట్ల గౌరవం ఉంది. అలాంటి వ్యక్తిని మేము దైవ సమానంగా భావిస్తున్నాం," అని పేర్కొన్నారు. సన్మానం %--% స్మృతిచిహ్నంఅనంతరం సుబ్రహ్మణ్యం దంపతులను శాలువాతో, పుష్పగుచ్ఛాలేతో ఘనంగా సన్మానించారు. వారికి స్మృతిచిహ్నం అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రవీందర్ నాయక్, షాద్‌నగర్ సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్, వెంకటకృష?, విజయశేఖర్, ఆనంద్, కుమార్, శ్రీధర్, గోపాల్, సతీష్, తేజశ్రీ, సుభాష్, ప్రియాంక తదితర ఎల్ఐసీ అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.ఏజెంట్లలో శేఖర్, పార్థసారథి, సురేష్, మానపాటి ప్రదీప్ కుమార్, మాధవులు, బండి కిరణ్, సత్తయ్య, రాజయ్య, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

# చికాగో కార్మికుల సూర్తితో సమాన పనికి సమాన వేతనంకై కార్మిక వర్గం పోరాడాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం
టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్....




నేలకొండపల్లి మండలంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 139వ,మేడే వేడుకలు. నేలకొండపల్లిలో పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు, రామచంద్రపురం,లో దుడ్డేల గురవయ్య, అప్పనర్సిపురంలో కర్లపూడి రమేష్ దారమళ్ళ శీను,,ముజ్జిగూడెం, కటకం రామదాసు,లు టి యు సి ఐ జండాలను ఎగరవేసినారు. ఈ సందరరేగా టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించుకుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ బహుళజాతి సంస్థల కి పెట్టుబడిదారులకు అగు ఇనోసీస్,ఎల్ అండ్ టి, సంస్థలకు కార్మికుల శ్రమను అప్పనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేకుండా చేస్తున్నాడు, ప్రభుత్వ రంగ సంస్థలు అప్పనంగా అమ్ముకుంటూ దేశ సంపదను మోదీ అనుచరులకు దోచిపెడుతున్నాడు. ఇలాంటి సందరరేలో అమెరికాలో చికాగో కార్మికుల పోరాటసూర్తితో సమాన పనికి సమాన వేతనం కై దేశంలో ఉన్న కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, జనార్దన్ సింగ్, వెంకన్న, పిచ్చయ్య, మంగయ్య, సామేలు, శీను, కుటుంబరావు,నాగరాజు, సూర్యనాగేశ్వరరావు, జక్కయ్య, దేనయ్య, నరసింహారావు శ్రీను,రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగామేడే ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కెంద్రములొ మేడే సందర్భంగా చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోధుల యాదగిరి జండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఉపాధ్యక్షులు, మహమ్మద్ చాంద్ పాషా, కోశాధికారి ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది,చౌటుప్పల్ మున్సిపల్ గ్రంథాలయం పక్కన చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం మరియు ఐ ఎన్ టి యు సి తరపున మేడే ఉత్సవాలు చేయడం జరిగినది.ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామ్ చందర్, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజా ఐఎన్టియుసి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఐఎన్టియుసి మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, హాజరైనారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పింజర వినోద్ గౌరవ అధ్యక్షులు అలిసేరి బాబ్రాజు బీరప్ప శోభన్ యాదగిరి శాంతమ్మ శంకరమ్మ పారిజాత రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర లో మేడే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ తరపున కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి అంబేద్కర్ సెంటర్ మెయిన్ రోడ్డు మీదగా మధిర మున్సిపాలిటీ 8వ వార్డు బంజారా కాలనీ టీవీఎస్ షోరూం వద్ద గల కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ దిమ్మ వద్ద కు ర్యాలీగా వచ్చి మధిర మండల మరియు మధిర నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు కోరంపల్లి చంటి మరియు మధిర పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు ఎస్ కే బాజీ లు కలిసి ఐఎన్టీయూసీ జెండాని ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలోమధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యం బాబు ఆత్మ కమిటీ డైరెక్టర్ కర్నాటి రామారావు నిడమానూరి వంశీ ఖమ్మం జిల్లా మిషన్ భగీరథ అధ్యక్షులు అనంత రాములు యన్నం కోటేశ్వరావు సంపసాల రామక ృష? ఎర్రగుంట రమేష్ సూర్యదేవర కోటేశ్వరరావు బొల్లి ఎద్దు రాజేందర్ కోట నాగరాజు గౌసుద్దీన్ మధిర పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జ ప్రసాద్ శంకర్ శెట్టి శ్రీకాంత్ తోట గోపి కోరంపల్లి లోక చరణ్ అశోక్ సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నరు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పెళ్లిరోజు సందఠరేగాఅన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు తిరుమల శెట్టి వెంకటరమణ క ృష?వేణి పెళ్లిరోజు సందఠరేగా వ ృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందఠరేగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన వెంకటరమణ కి ప్రత్యేక ధన్యవాదాలు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# మాలల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద మే 2న చౌటుప్పల్ డివిజన్ మాల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు డివిజన్ నాయకులు కట్ట శంకరయ్య, ఈసం సోమేశ్వర్, పెరుమల్ల రవి, రాపోలు పవన్,దాసరి నరసింహ, లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మాలల భవిష్యత్తు కార్యాచరణ పై సమావేశంలో చర్చించనున్నట్లు తెలియజేశారు. సందఠరేగా మండల డివిజన్ కమిటీల ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. మాల మహానాడు గ్రామ మండల ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# పదేండ్లు మేమే ఆ తర్వాత మీ చరిత్ర ఫామ్ హౌస్ లోనే ఖతం

మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ ముల్సాబ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే1)



16నెలల నుంచి ఫార్మహౌజ్ లోనే పడుకొని జీతం, ఇప్పటి వరకు 65లక్షలు జీతం తీసుకున్న కెసిఆర్ పిల్లన్ని అసెంబ్లీ కి పంపిస్తే, ప్రతిపక్ష నేతగా మీరెందుకు ఫార్మహౌస్ లోనే పడుకొని తెలంగాణ ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారు బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ ధ్వజం.అధికారం ఉంటేనే పనిచేస్తారా, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కల్పించింది, కానీ కెసిఆర్ ప్రతి పక్షపాత్ర పోషించకుండా ఎందుకు ఫార్మహౌజ్ లోనే పడుకుంటున్నారని హాఫిజ్ మొల్సాబ్ ప్రశ్నించారు, ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలన్నారు, పిల్లల్ని అసెంబ్లీ కి పంపితే మీ రెందుకు ప్రతిపక్ష నేతగా, మీరెందుకు పార్టీ అధ్యక్షులు గా ఉండాలి అని అయన ప్రశ్నించారు, ప్రజలు కష్టాల్లో ఉంటే, మీరెందుకు ప్రజల వద్దకు వెళ్లడం లేదు అని అన్నారు, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్అయంద, కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడు కుంటారు అని హాఫిజ్ మొల్సాబ్ అన్నారు, మీ వ్యవహారం ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మీ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం అని హాఫిజ్ మొల్సాబ్ పేర్కొన్నారు.



# సైకిల్యాత్ర యువతకు సైకిళ్ల పంపిణి

ప్రజా గొంతుక న్యూస్,(మే1) సూర్యాపేట:

ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన బిఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ కు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సారథ్యంలో కొనసాగిన సైకిల్ యాత్ర విజయవంతగా ముగిసింది. ఈ సందఠరేగా జరిగిన యాత్రలో వెన్న రవితేజ రెడ్డి సహకారంతో ఉపయోగించిన సైకిళ్లను యాత్రలో పాల్గొన్న యువకులకు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందఠరేగా యాత్రలో పాల్గొన్న యువకులతో పాటు వారికి సహకారం అందించిన వెన్న రవితేజ రెడ్డి, గాలి సాయి, చల్లా లక్ష్మీకాంత్ లను మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అభినందించారు..

# కార్మికుల సోదరులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 01:



రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష: కార్మికులపై కేంద్ర భాజపా ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతున్నాయని బారాస కార్మిక విభాగం మెదక్ జిల్లా. శివంపేట మండలం, నవాబ్ పేట ఫ్లెమింగ్ పరిశ్రమ కార్మిక సంఘం అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్రాగౌడ్ అన్నారు. శివంపేట మండలం నవాబ్ పేట ఫ్లెమింగ్ పరిశ్రమ ముందు బీఆర్ఎస్ కార్మిక విభాగం జెండాను ఆయన గురువారం ఆవిష్కరించారు. కార్మికుల సమస్యల గురించి సంక్షేమం కోసం కార్మికుల తరఫున అనునిత్యం వారి సంక్షేమానికి క ృషి చేస్తానని జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులను ఉద్దేశించి అమూల్యమైన సందేశాన్ని కార్మికుల సోదరులందరికీ అందించడం జరిగింది.

# ఏఐటియుసి నేత ృత్వంలో మే డే

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//





స్థానిక బొమ్మకుర్ చౌరస్తాలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే ను. హమాలీ సంఘం మరియు తాపీ మేస్త్రి సంఘాలు కలిసి నిర్వహించుకున్నాయి. ఈ సందఠరేగా యూనియన్ అధ్యక్షుడు (హమాలీ) మూడావత్ లక్ష్మణ్ నాయక్ మరియు యాట వెంకటయ్య(తాపీ మేస్త్రి) రెండవ అంతర్జాతీయ 1904 ఆరవ సమావేశం, ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క తరగతి డిమాండ్ల కోసం మరియు సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన అన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థలు మరియు అన్ని దేశాల ట్రేడ్ యూనియన్లు శక్తివంతంగా ప్రదర్శన సందఠరేగా మేడే ఏర్పడిందని జిల్లా నాయకులు సీతారాం నాయక్ అన్నారు.

# చికాగో అమరవీరుల సూర్తితో పోరాడుదాం

ఏఐటియుసి మండల అధ్యక్షులు వంగ ఓదెలు

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

ఈరోజు కోరపల్లి గ్రామంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో 139వ మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందఠరేగా ఏఐటియుసి మండల అధ్యక్షులు వంగ ఓదెలు మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో 1886 లో చికాగో నగరంలో కార్మికులందరూ 8 గంటల పని దినాలు కావాలని ఉద్యమం చేస్తుంటే హే మార్కెట్లో కార్మికుల పై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరపడం మూలాన కొంతమంది కార్మికులు చనిపోవడం జరిగింది అదే సూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కూడా ఎనిమిది గంటల పని దినాలు కావాలని 1886 నుండి 1890 మే 1 న అమలు కావడం జరిగింది అందుకే మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారుచికాగో అమరవీరుల సూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు కార్మికులందరూ కలిసి పోరాటాలు చేయాలని గతంలో రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను దగా చేస్తుంటే రైతులందరూ కలిసి సంవత్సరం పాటు ఢిల్లీ నడిబొడ్డున పోరాడి 750 పైచిలుకు రైతులు మరణించిన తర్వాత ఆ నల్ల చట్టాలను రద్దు చేయడం జరిగింది . బ్రిటిష్ వాళ్లు అప్పుడు పన్నుల రూపంలో కార్మికులను రైతులను ప్రజలను దోచుకుంటూ నేడు ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం నాయకులు కూకట్ల కుమార్ పి రాజు ఎన్ రాజు అనుపరాజు బద్రి చక్రపాణి వీరయ్య రాజయ్య అజయ్ తిరుపతి సది సుమన్ కమలాకర్ శ్రీధర్ గిరవేన రాజు తదితరులు పాల్గొన్నారు



# కార్మికుల పోరాటం, శౌర్యానికి ప్రతీక మేడే

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్.

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం




నేలకొండపల్లి కార్మికవర్గ అస్థిత్వానకి సాగిన వీరోచిన పోరాటాలు, త్యాగాలతో పునీతమైన కార్మిక సమరాల శౌర్య పతకమే మేడే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రము లోని కర్నాటి క ృష?య్య భవనం వద్ద 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందఠరేగా అరుణ పతాకం ఆవిష్కరించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడారు...... కార్మికవర్గం జరిపిన పోరాటాల ఫలితంగా దేశంలో 44కార్మక చట్టాలు రుపొందించబడ్డాయన్నారు. మే డే స్పూర్తి తో మరో పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు మారిశెట్టి వేంకటేశ్వరరావు, పాల్తియా శ్రీనివాస్ రావు, కౌన్సిల్ సభ్యులు రాయల మాధవరావు,కాశబోయిన అయోధ్య, పాలపాటి అశోక్,క్రిష?, చావా గణపతి, వల్లలా క ృష?, పొలంపల్లి నారాయణ, గుగులోతు వేంకటేశ్వర్లు, మేకల బాబు, చేన్నబోయిన మల్లయ్య, సత్తార్. పుల్లయ్య నేలకొండపల్లి హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు. అదే విధంగా సహాయ కార్యదర్శి లు మారిశెట్టి వేంకటేశ్వరరావు, పాల్తియ శ్రీనివాస్ రావు, కర్నాటి క ృష?య్య నగర్ లో, మంగాపురం తండా లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు రాండి...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆహ్వానించిన గ్రామస్తులు
తిరుమలాయపాలెం ప్రజాగొంతుక న్యూస్.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామాల్లో త్వరలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గ ృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ.మరియు బీరోలు సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి నీ హస్నాబాద్ గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో గురువారం కలిసి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు హాజరవ్వాలని ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మాగీ వెంకన్న. మాగి లక్ష్మయ్య. మాగి వెంకన్న. (ప్రొఫెసర్). మాగి వెంకటయ్య. యతాకుల నాగేశ్వరరావు. పాల్గొన్నారు,

# యువత రాజకీయాల్లో ఎదగడానికి అవకాశం ఉన్న ఏకైక రాజకీయ సంస్థ కాంగ్రెస్ పార్టీ..

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 01 (ప్రజాగొంతుక) :



దార్శనిక నాయకుడు సేవకు నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే తెలంగాణ రాష్ట్రంలో అభివ ృద్ధి రాజకీయాల నాణ్యత మెరుగుపడుతోంది శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ కేఎల్సిసి కన్వెన్షన్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని, మాట ఇచ్చాం, చేసి చూపిస్తాం అని, అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా తాము ప్రజలకు, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, మీతో నడుస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిదని, కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం, భారత రాజకీయాల భవిష్యత్తు, దేశం పట్ల దార్శనికత కలిగిన, రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే రాహుల్ గాంధీ రాజకీయాల్లో మాకు ఆదర్శం, స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఇక మన రాష్ట్రానికి వస్తే మనకు శక్తివంతమైన నాయకత్వం ఉందని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎల్లప్పుడూ కార్యకర్తకు అండగా ఉంటూ, కాంగ్రెస్ క్యాడర్ కు మద్దతు ఇచ్చి,ప్రోత్సహించే విధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపు కు అనుగుణం గా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు క ృషి చేస్తూ, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# మల్యాల లో ప్రధాని మోదీకి పాలాభిషేకం

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండల కేంద్రంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో భారత ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకంలిభారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర?యం తీసుకుంది. బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కరా?టకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని అధికారం పోయాక విమర్శలు తప్పు చేసేది ఏం లేదు కానీ మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర?యాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ , ఎస్టీ లు మరియుప్రతి కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారు ఈ కులగణణ 'సమ్మిళిత వ ృద్ధి' వేగం గా పుంజుకుంటుందని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో ముగించనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. బుడిగె సురేష్. రమ. కోను శ్రీనివాస్. రాజ్ కుమార్. చిన్న మల్లేశం. నీలం రవి. రుత్త కిషన్. బొమ్మిన పరమేష్. గుండేటి గంగారం. గంగిశెట్టి రాజేశం. పొన్నగంటి రవి. సంఘ శంకర్. సునాకుల శ్రీనివాస్. హరీష్. ఉప్పుల సంతోష్. నాయకులు, బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రమ జీవులందరికీ మేడే శుభాకాంక్షలు :



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 01 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ లో ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా సానిటేషన్ ఎస్ఆర్ పి నరసింహ ఆహ్వాన మేరకు కార్మికుల ఐక్యతను చాటుతూ జెండా ఆవిష్కరించి జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మే డే ప్రత్యేకమైన రోజు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం మెరుగైన పని పరిస్థితులను అనుభవిస్తున్నాం. ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, అందరికీ సమానమైన అవకాశాలు, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని వాతావరణం ఉండేలా ప్రభుత్వాలు, అధికారులు క ృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరి శ్రమ విలువైనది. చిన్నదైనా, పెద్దదైనా, ఏ పని చేసినా సమాజ అభివ ృద్ధికి తోడ్పడుతుంది. మీ మీరు చేసే పని మనసు పూర్తిగా గౌరవిస్తూ మీ హక్కుల కోసం, మీ కష్టసుఖాల కోసం కొట్లాడడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాట ఇస్తూ,ఈ మేడే రోజు మీ యొక్క జీవితాలలో కొత్త ఉత్సాహాన్ని, ప్రేరణను నింపాలని మీ శ్రమకు తగ్గ ఫలితం పొందాలని ఆశిస్తూ మరోసారి కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, నరసింహ, కిరణ్, అనిల్, రాజేష్ యాదవ్, శ్యామ్ రాజ్, శివ, నిర్మల , తిమ్మక్క మొదలగు వారు పాల్గొన్నారు



# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం.

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 01 (ప్రజాగొంతుక) : మేడే సందర్భంగామియాపూర్ ప్రాంతంలో ఎం ఎ నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, ఓంకార్ నగర్, పిఎస్ నగర్ టిఎన్ నగర్ మియాపూర్ విలేజ్, కాలనీలో పార్టీ జెండా లను యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన పార్టీ జెండా లను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం యం సి పి ఐ (యు), గ్రేటర్ కార్యదర్శి వైదమ్ శెట్టి రమేష్, అఖిల భారత కార్మికుల సంఘాల కేంద్రం( ఎ ఐ సి టి యు)రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడాడుతూ ? నేడు కూడా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు, ఉద్యోగ వర్గాలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కాలరాసేందుకు అవసరమైన విధానాలను పాటిస్తూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత పని గంటల సమయాలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అనేక పెట్టుబడిదారీ దేశాలలోని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పేద మధ్యతరగతి వర్గాలు నిరసన ప్రదర్శనలు చెబుతున్నారు. కాబట్టి మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి, ఎ ఐ టి యు గ్రేటర్ నాయకులు కర్ర దానయ్య, జి శివాని, పార్టీ డివిజన్ నాయకులు, డి మధుసూదన్, ఎండి సుల్తానా బేగం, జి లలిత, డి నరసింహ, రజియా బేగం, రాములు, కే రాజు, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, ఇసాక్, శ్రీనివాస్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు



# అత్యధిక ఫ్యాక్టరీలు పరిశ్రమలు నియోజకవర్గంలో ఉన్నా లేబర్ ఆఫీస్ లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు

## భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా

ప్రజా గొంతుక న్యూస్/హుజూర్ నగర్ హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని మొదటి జెండాను శాంతి స్తూపం వద్ద అధ్యక్షుడు షేక్ సైదా ప్రధాన కార్యదర్శి వినాయకరావు ఎగరవేయగా రెండవ జెండాను టౌన్ హాల్ వద్ద ఉపాధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి), గౌరవ అధ్యక్షులు మన్యం సైదులు, సహాయ కార్యదర్శి అయితగాని నర్సింహారావు ఎగరవేశారు. మూడవ జెండాను కోశాధికారి ఏలియా మేస్త్రి రాడ్ బెండింగ్ వెంకన్న సెంట్రింగ్ నాగుల్ మీరా సెంట్రింగ్ హుస్సేన్లు పిట్టల రమేష్ లు నాలుగు జెండాను పవనపుత్ర హౌసింగ్ పెయింటర్స్ అధ్యక్షుడునాయుడు పెయింటింగ్ వర్కర్స్ తో కలిసి ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ ప్రపంచ భవన నిర్మాణ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు అత్యధిక కార్మికులు ఫ్యాక్టరీలు పరిశ్రమలు హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉన్నా లేబర్ ఆఫీస్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద ృష్టికి తీసుకువెళ్తానన్నారు.లేబర్ ఆఫీస్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా పార్టీలకతీతంగా అన్ని కార్మిక సంఘాలు క ృషి చేయాలన్నారు. మే డే ను విజయవంతం చేసిన భవన నిర్మాణ కార్మికులందరికీ క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా,రాధారెడ్డి, రాడ్ బెండింగ్ శ్రీను,టైల్స్ నాగయ్య కర్నే శీను, రాడ్ బెండింగ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం..

## రాహూల్ గాంధీ, సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ రాహూల్ గాంధీ, సోనియా గాంధీ లు చాలా కాలంగా డిమాండ్ చేయడం జరిగింది . ఎట్టకేలకు ఇవాళ జరిగిన క్యాబినెట్ భేటీలో కాంగ్రెస్ డిమాండ్ కు ఓకే చెప్పింది మోడీ సర్కార్.దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగననకు అంగీకారం తెలిపిందని కులగణన దేశానికిఆదర్శంగానిలిచిందనిఈసర్వేయావత్భారతావనికిదిక్సూచిగానిలిచిందన్నారు.రాష్ట్రంల ో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివరి?స్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025లో జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్ తో కేంద్రం నిర?యించింది . క్యాబినెట్ భేటీ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష?వ్ ఈ మేరకు సంచలన నిర?యాన్ని వెల్లడించారు. ఈ నిర?యంతో 94 ఏళ్ళ తర్వాత దేశవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇదొక చారిత్రాత్మక నిర?యమనే చెప్పాలి.1931 లో కులగణన తర్వాత 2011 దాకా కులగణన జరగలేదు. 2011లో సామజిక ఆర్థిక కులగణన చేపట్టినప్పటికీ అది పూర్తిస్థాయి కులగణన కాదని విమర్శలున్నాయి. ఈ సర్వేలో సమగ్ర కులజాబితా వెల్లడించలేదని విమర్శలున్నాయి.దేశవ్యాప్తంగా బీసీ కులగణన పట్ల రాహూల్ గాంధీ,సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, జిల్లా సందీప్, మాజీ ఎంపీటీసీ నీల రమేష్, హరి క్రిష?, మ్యాకల రమేష్, అఖిల్ మాల, యూత్ కాంగ్రెస్ జనగామ మండల ఉపాధ్యక్షులు బక్క ప్రవర్ధన్,అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎలిగేడులో ఘనంగా మేడే వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు మండల కేంద్రంలో ని ప్రపంచ కార్మిక దినోత్సవం ఈ సందరరేగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా పార్టీ జెండాను సిఐటియు మండల నాయకులు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ మే 1న అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో కార్మికులు హక్కుల కోసం 8 గంటల పని దినం కావాలని సమ్మె చేస్తున్న కార్మికులపై సైద బలలు ఒకసారిగా కార్మికులపై విరుచుకుపడ్డాయి తుపాకి గు%శీ%ళ్లకు భలే రక్తం చిందిస్తూ మరణించిన కార్మికుల రక్తంతో తడిసిన తమ బట్టలు శ్రామిక శక్తులకు అండగా నిలిచి ఎర్రజడగా ఎగరవేయడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటి నాయకులు , గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు..



# నరేంద్ర మోడీకి పాలాభిషేకం

దేశమంతట కులగణన ప్రకటించడం హర్షం.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు

కుల్కచర్ల ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దేశమంతట కులగణన ప్రకటించడంతో పాలభిషేకం చేశారు.ఈ సందరరేగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కులగణపై కేంద్ర ప్రభుత్వం సంచలన ప్రకటన చేయడం అర్హనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణన చేపట్టడం గర్వంగా ఉందని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కులగణనను వ్యతిరేకించిందని దుయ్యబట్టారు.ఇప్పుడు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబినెట్లో కులగణనను చేపట్టడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గణపురం వెంకటయ్య గౌడ్,జానకిరామ్, మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,మల్లేశం,రాజేందర్,పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక రాజీవ్ స్మారక భవనం ముందు ఐఎన్టియుసి జెండాను ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ జెండాను ఆవిష్కరించారు.ఈ మేడే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు మత్స్య సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి బొడిగె బాలక ృష? హాజరైనారు. ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కొండూరు వెంకటయ్య చింతల సాయిలు ఊదరి నరసింహా దోనకొండ క ృష? కేతరాజు అచ్చయ్య పందుల రాజేష్ బోదుల యాదగిరి చాంద్ పాషా అలిసేరు బాలరాజు కందగట్ల చరణ్ బోయ లింగస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కోడూరుశివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన ఉప్పలలత లింగారెడ్డి కూతురు వినీషా( అలేఖ్య) పూర్ణచందర్ గార్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా 5000ఐదువేల రూపాయలు కానుకగా కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈ సందర్భంగా వంచ వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, కందుకూరి కనకరాజు, ఉమ్మెత్తల సంతోష్ రెడ్డి, పిట్టల వెంకటేష్ ,కర్రె సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వపూర్ హమ్లెట్ గ్రామమైన జయాల గ్రామంలో గిద్దల పుష్ప నరసయ్యల కుమార్తె రాణి వివాహ మహోత్సవానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా వివాహ వేదిక వద్ద పుస్తె మట్టెలను వారి తల్లిదండ్రులకు అందజేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్ళికి సహాయం అందించమని అడగగానే మరో మారు ఆలోచించకుండా వెంటనే సంబంధించి పుస్తె మట్టెలు అందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పెళ్ళికూతురు కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మరికూకు బాలయ్య, గిద్దెల కర్ణాకర్, రాకేష్, ప్రశాంత్, భాస్కర్, క్రాంతి, అరవింద్, కుమార్ రాజు, హరిబాబు భగన్ తదితరులు పాల్గొన్నారు.



# భవన రంగాల కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వారోత్సవాలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో 139 వ మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బచ్చన్నపేట టిబిఎన్ఆర్ కేఎస్ మండల అధ్యక్షుడు జెగ్రిపోతుల రాజు జెండా ఆవిష్కరించి మాట్లాడారు 1886లో చికాగో నగరనా వేలాది మంది కార్మికులు 18 గంటల పని దినాని ఎనిమిది గంటలకు కుదించాలని నిరసిస్తూ ఎంతోమంది కార్మికులు తమ



రక్తాన్ని ధారబోసి సాధించుకుందే మేడే అని అన్నారు ఈ మేడే సందర్భంగా అమరులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని కర్షకులకు శ్రామికులకు ప్రపంచ కార్మికులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య ఆధ్వర్యంలో బి ఎన్ ఆర్ కె ఎస్ జెండా ఆవిష్కరించి శ్రమను నమ్ముకొని చెమటోడుస్తున్న ప్రతి కార్మికుడికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, టైల్స్ అధ్యక్షుడు గంధ మల్ల కిష్టయ్య కాసర్ల కరుణాకర్, బియ్య ఐలయ్య , పర్వతాలు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు జె గ్రిపోతుల అంజయ్య, ఉప్పరి నరసయ్య, రంగారెడ్డి, ఇరుగు మహేందర్, గంధమల్ల నరేష్, గుడ్ల మనోహర్, అబ్బ సాయిలు, పుల్లయ్య, బిక్షపతి, జంపయ్య, కుక్కుడాల పాండు రంగం, శ్రీనివాస్, జయరాజ్, లక్ష్మయ్య, సంపత్, కిషన్, ఉప్పలయ్య, ఉపేందర్,సిద్దులు,మోహన్, అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో సమస్యలపై పోరాడుదాం

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఉప్పరగోని లింగస్వామి) మునుగోడు : మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి భీమనపెల్లి రమేష్ ఆధ్వర్యంలో 139 మే డే సందర్భంగా సిపిఐ జెండాను ఎగరవేయడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ గట్టుపల్ మండల కేంద్రం 139 మే డే సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ చికాగో నగరంలో 1886 కార్మిక హక్కులపై 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా పోరాడిన చికాగో అమరవీరుల రక్తముతో చెందిన 139 వ మే డే సందర్భంగా అమరవీరుల యొక్క ఆశయ సాధన కోసం భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం అనేక మైనటువంటి పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడడానికి భారతీయ కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ పార్టీ ) ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కుల కాలరాశి దాన్ని కార్మికుల యొక్క చట్టాలను ఎత్తివేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ మేడే కార్యక్రమంలో మండల సిపిఐ సహకార దర్శి రాపోలు సత్తయ్య. మండల కార్యవర్గ సభ్యులు ఏంది నరసింహ. అయితే పాక లక్ష్మయ్య. అనిమల్ల శేఖర్. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం సుధాకర్ రెడ్డి. గట్టుపల్ పట్టణ కార్యదర్శి కారింగు శ్రీను సీనియర్ నాయకులు ధనంజయ వర్కాల యాదయ్య. గట్టుపల పట్టణ సహాయగూడెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను సత్కరించిన ప్రధానోపాధ్యాయులు ఎం సమ్మయ్య

## సర్కారు పాఠశాల పదో తరగతి ఫలితాలలో మెరిసిన విద్యా కుసుమాల ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్ కోరపల్లి హై స్కూల్ లోని విద్యార్థినీ విద్యార్థులు జమ్మికుంట మండలంలో టాపర్గా నిలిచారు ప్రధాన ఉపాధ్యాయులు ఏం సమ్మయ్య మరియు ఉపాధ్యాయులు రాజయ్య దేవదాస్ శ్రీనివాస్ నరహరి రవికాంత్ రాజు పద్మ శ్రీనివాస్ కుమార్ విజయేందర్ రెడ్డి సంపత్ ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలియజేశారు కోరపల్లి గ్రామ విద్యార్థి గిరవేనా స్పందనను మండల టాపరుగా కార్పొరేషన్ పాఠశాలలకు తక్కువ కాదని నిరూపించిన విద్యార్థిని ఉపాధ్యాయులకు గౌరవాన్ని తెచ్చి పెట్టిందని గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులు అందరూ కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ ,గౌడ్పోల్సాని సత్యనారాయణ రావు, పింగిలి శ్రీనివాస్ గిరవేణ శ్రీనివాస్ పుల్లూరి కుమార్ జంపయ్య బక్కతట్ల శ్రీనివాస్ తదితరులు నాయకులు అందరూ మాట్లాడుతూ ఉపాధ్యాయుల స్ఫూర్తితోనే విద్యార్థులు ప్రతిభను చాటారని ఉపాధ్యాయుల ప్రోత్సాహం విద్యార్థులకు అవసరమని విద్యార్థులందరూ కూడా ఇకముందు ఉన్నత చదువులలో అద్భుతంగా రాణించాలని కోరుతూ విద్యార్థులను ఘనంగా సత్కరించారు